

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
బుధవారం 10-1-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


## తెన్నేటి పార్కు వద్ద ఫ్లోటింగ్ సీ బ్రిడ్జ్

- రూ. కోటి వ్యయంతో శరవేగంగా నిర్మాణం
- ఈ నెల 15 లేదా 20 లోగా ప్రారంభానికి సన్నాహాలు
- ఒకే సారి వంతెనపైకి 100 మందికి అనుమతి 100 అడుగులు సముద్రంలోకి వెళ్లే అవకాశం
- టికెట్ ధర రూ. 150 ఉండే ఛాన్స్



**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్ :** పర్యాటకులు బీచ్‌లోకి వెళ్లి మరింత సరదాగా గడిపే రోజులు రాబోతున్నాయి. శరవేగంగా ఈ పనులు పూర్తికానున్నాయి. కొద్ది రోజుల వ్యవధిలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఫ్లోటింగ్ సీ బ్రిడ్జిని అందుబాటులోకి తేవాలని విశాఖ పట్నం మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాట్లు చేస్తోంది. త్వరలోనే ఈ ఫ్లోటింగ్ సీ బ్రిడ్జ్(ఎఫ్ఎస్‌బీ)ని ప్రారంభించడానికి టెండర్లను పూర్తి చేసి కాంట్రాక్టర్ ను కూడా ఎంపిక చేసింది. ప్రముఖ ప్రైవేట్ కంపెనీ మిస్సెస్ శ్రీ సాయి మోక్ష షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్‌కు ఇప్పటికే అంగీకార పత్రాన్ని కూడా వీఎంఆర్‌డీఏ జారీ చేసేసింది. పనులను పూర్తి చేసి, జనవరి 15న జరుపుకునే సంక్రాంతి నాటికి ఎఫ్ఎస్‌బిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఆ కంపెనీ ముందుకెళ్తోంది. ఏ మాత్రం ఆలస్యం జరిగినా ఈ నెల 20 నాటికైనా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. సముద్రంపై తేలియాడుతున్నట్టు కనిపించే ఈ వంతెనపై ఒకేసారి 100 మంది పర్యాటకులు అడుగు పెట్టే విధంగా దీన్ని రూపొందించారు. సముద్రంలోకి 100 మిగతా 2లో

# 'గ్రేటర్' బడ్జెట్ అంకెల గారడీ!

➤రూ.5,457.23 కోట్లతో జంబో బడ్జెట్ ➤ఆదాయం, ఖర్చులకు పొంతనలేదాయే..! విపక్షాలు మండిపాటు➤సీపీఐ, సీపీఎం, టీడీపీ, జనసేన సభ్యుల ఆందోళన

(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)

విశాఖ నగరంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకే పరిమితమై చేస్తున్నారని, నగర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తూ వైసిపి పాలకవర్గం నగర ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, అంకెల గారడీతో వేలకోట్లతో బడ్జెట్‌లు రూపొందించి ఆమోదించుకోవడం తప్ప ప్రజల అవసరాలకు ఖర్చు చేసింది శూన్యమని విపక్ష కార్పొరేటర్లు మండిపడ్డారు. జీవీఎంసీ 2024-25 వార్షిక బడ్జెట్ సమావేశం మంగళవారం మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. గడిచిన తొమ్మిది నెలల్లో జీవీఎంసీకి వచ్చిన ఆదాయం ఎంత? ఖర్చు ఎంత చేశారో చెప్పాలని సిపిఐ ఫ్లోర్ లీడర్ ఏ.జే స్టాలిన్ సభలో ప్రశ్నించారు. ఈ బడ్జెట్ వాస్తవిక అంచనాలకు దూరంగా ఉందని, అంకెల గారడీతో వేలకోట్లతో ప్రజల్ని మోసగించడం సరికాదని, మరోసారి సవరించి ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని స్టాలిన్ కోరారు. 98 వార్డుల్లో అభివృద్ధి సక్రమంగా జరగడం లేదని, విలీన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కు నిధులు కేటాయించడం లేదని పలువురు సభ్యులు మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ నిధులను సైతం మిగతా 2లో







## 7 గ్యారంటీలతో ఏపిలో అధికారంలోకి వస్తాం



- భారత్ జోడో పోస్టర్ ఆవిష్కరణ
- పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు 2 లో

## జనసేన పార్టీ సేవలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### సోషల్ మీడియా ప్రతినిధులతో వంశీకృష్ణ

**విశాఖపట్నం జనవరి 9, మేజర్‌న్యూస్ :**సోషల్ మీడియా ద్వారా పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా ప్రతినిధులు కీలక పాత్ర వహించాలని జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ సూచించారు. శివాజీ పాలెం జనసేన క్యాంప్ కార్యాలయంలో జనసేన సోషల్ మీడియా ముఖ్య నాయకులుతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో సోషల్ మీడియా ఇన్ఛార్జి తో పాటు, ప్రతి వార్డులో సోషల్ మీడియా కన్వీనర్, మరియు నగరానికి సంబంధించి సోషల్ మీడియా ఇంఛార్జి నియామకం త్వరలో చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. గౌరవ పార్టీ పెద్దలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశానుసారం త్వరలో సోషల్ మీడియా వేదికగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. పార్టీ సోషల్ మీడియా లో



పనిచేయుటకు ఉత్సహం వున్న వారు నియోజకవర్గ ఇంఛార్జి ద్వారా బయోడేటా అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల నుంచి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుడివాడ పయనమెటు!

➡ పార్లమెంటుకా.. పెందుర్తికా ➡ తర్జనభర్జన పడుతున్న క్యాడర్ ➡ ఇంతకీ మంత్రి మనస్సులో ఏముంది..!

**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్ :** జిల్లా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఏ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తారోనన్న అనుమానం క్యాడర్‌లో ఆసక్తి రేపుతోంది. మెజార్టీ వర్గాలయితే పెందుర్తి నుంచే పోటీ చేస్తారనే ప్రచారం గత రెండు రోజులుగా జోరందుకుంది. కానీ ఆయన మనస్సులోని మాట మాత్రం ఎవరికీ తెలీకపోవడంతో అసలేం జరుగుతోందోనన్న అనుమానం ఆయన వర్గీయుల్లో రేగుతోంది. రెండో విడత జాబితాలో మంత్రి అమర్ ప్రాతినిధ్యం వహిస్తున్న అనకాపల్లి నుంచి మలసాల భరత్ కు అవకాశం ఇవ్వగా.. మంత్రి అమర్‌కు ఇంకా ఏ స్థానం కేటాయించలేదు. దీంతో అమర్‌ను పార్టీ ఏం చేయబోతోంది అంటూ ఏపీ రాజకీయాల్లో పెద్ద చర్చే నడుస్తోంది. ఒకానొక దశలో అసలు అమర్ కు టికెట్ ఉంటుందా? ఉండదా అన్న చర్చ కూడా జరిగింది. ఈ నేపథ్యంలో కొత్త సమన్వయకర్త భరత్ కుమార్ ను అనకాపల్లిలో పరిచయం చేసే సమావేశంలో మంత్రి అమర్ తీవ్ర భావోద్వేగానికి లోనవడం కూడా పలు అనుమానాలకు ఊతమిచ్చినట్టయ్యింది. తాను అనకాపల్లి నియోజకవర్గం వీడి వెళుతున్నందుకు బాధగా ఉందన్న మంత్రి.. ఆ క్రమంలో ఎమోషనల్ అయ్యి కంటి వెంట ధారగా నీళ్లు కారడంతో ఆ బాధను నియంత్రించుకోలేక కాసేపు మౌనంగా ఉండిపోవడం కూడా అనేక చర్చలకు తావిచ్చింది. గుడివాడ ఎక్కడ దొరుకుతాడా అని ఎదురు చూసిన టీడీపీ, జనసేన పార్టీల ప్రతినిధులకు టికెట్ తెచ్చుకోలేకపోయాడన్న విమర్శలు ఎక్కు పెట్టకమునుపే నగర పరిధిలోనే టికెట్ తెచ్చుకునేందుకు అమర్ ప్రయత్నిస్తున్నట్టుగా చెప్పుకుంటున్నారు. ఆ విధంగా ప్రతిపక్షాలకు సమాధానం చెప్పినట్టుగా ఉంటుందని కూడా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**పెందుర్తి కి అమర్....!**

తాజాగా అమర్ కు అనకాపల్లి జిల్లా పెందుర్తి నుంచి పోటీ చేసేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న ప్రచారం ప్రస్తుతం నగరంలో జోరుగా నడుస్తోంది. మంత్రి అమర్నాథ్‌కి పెందుర్తి అసెంబ్లీ టికెట్ కేటాయించినట్టు పార్టీ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమర్‌ను ఒకానొక సమయంలో అనకాపల్లి పార్లమెంట్ కు పోటీ చేయించాలని చూసిన పార్టీ హైకమాండ్ చివరకు పెందుర్తిలో సర్వే చేయించి సానుకూల ఫలితం రావడంతో ఆ అసెంబ్లీ టికెట్ ఖరారు చేసిందన్న ప్రచారం జరుగుతోంది. అమర్ తాత, తండ్రి కూడా పెందుర్తి నుంచి ఎమ్మెల్యేలు గా ఎన్నికైన చరిత్ర ఉండడంతో తాను లోకల్ బోయ్‌గా ప్రచారం చేసుకునే వీలుందని అంటున్నారు. పెందుర్తి అమర్ కుటుంబానికి రాజకీయ కార్యక్షేత్రం లాంటిది. అమర్ తాత గుడివాడ అప్పన్న 1978లో పెందుర్తి నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అయ్యారు. తరవాత అమర్ తండ్రి గుడివాడ గుర్నాధరావు 1989-94, 1994-98 వరకు పెందుర్తి నుంచి కాంగ్రెస్ ఎమ్మె ల్యేగా ఎన్నికై 1994-98 వరకు రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖా మంత్రి గా పనిచేశారు. అమర్ తండ్రి మరణానంతరం 2004 లో మిగతా 2లో



## గ్రామాల పురోభివృద్ధికి సమగ్ర ప్రణాళిక అవసరం

### -ఆరోగ్యకర గ్రామాలను రూపొందించాలి-జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు




**విజయనగరం బ్యూరో, జనవరి 09,మేజర్‌న్యూస్:** గ్రామాలు అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించడానికి సమగ్రమైన ప్రణాళికలను రూపొందిచాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. ప్రజా ప్రణాళిక 2024-25 పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం జెడ్‌పి సమావేశ భవనంలో మంగళవారం ప్రారంభమయ్యింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మిగతా 2లో

## అభివృద్ధి పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

### సభ్యుల ఆమోదంతో బడ్జెట్ ఆమోదం

### జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ




శ్రీకాకుళం,జనవరి 9, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ జడ్పీ సభ్యులను కోరారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బడ్జెట్ సమావేశాన్ని ఆమె అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడ్జెట్ సవరణ, అంచనా బడ్జెట్ ఆమోదించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.జడ్పీకి ఆదాయం ఇచ్చే శాఖలు సకాలంలో చెల్లిస్తే అభివృద్ధి పనులకు వినియోగిస్తామన్నారు. పంచాయతీల్లో జరుగుతున్న పనులను పరిశీలించాలని సభ్యులను కోరారు. జిల్లాకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలు ఆమోదం కోసం బడ్జెట్ సమావేశంలో సభకు నివేదించగా15వ ఆర్థిక సంఘం నిధులు (కేంద్ర ప్రభుత్వం గ్రాంటు) ద్వారా జిల్లా ప్రజా పరిషత్ కు 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.193487800/-లు, 2024-25 సంవత్సరానికిమిగతా 2లో

## యువతకి అవసరమైన నైపుణ్యాలను కల్పించడంలో ఏపీ ప్రథమం

### ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి

### ఏపీ ఎస్.ఎస్.డి.సి ఆధ్వర్యంలో విశాఖలో ఇండస్ట్రీ స్టేక్ హోల్డర్స్ వర్క్ షాప్

**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్ :** ఏపిలో యువతకి అవసరమైన నైపుణ్యాలను కల్పిచడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రథమంలో ఉంటారని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు ( స్కిల్ ట్రైనింగ్ %ఛ% జాబ్ ఫెయిర్స్) గాది శ్రీధర్ రెడ్డి అన్నారు. ఉత్తరాంధ్రకు సంబంధించి 100కు పైగా పరిశ్రమలతో మంగళవారం హొటల్ ఫెయిర్ ఫీల్డ్ మారియట్లో స్కిల్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ %టా%.సురేష్ కుమార్, ఎండి%ఛ%సీఈఓ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఒక్కరోజు వర్క్ షాప్ ని నిర్వహించారు. దీనికి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే స్కిల్ కాస్కేడింగ్ సిస్టం ద్వారా 192 స్కిల్ హబ్లు, 26 స్కిల్ కాలేజీ లను ఏర్పాటు చేసి ప్రతిఏడాది 50 ,000 లకు పైగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామ్మని పేర్కొన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రతి జిల్లాలో 2 జాబ్ మేళాలు నిర్వహించి 30 000 మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. రానున్న రోజులలో స్కిల్ యూనివర్సిటీ ని తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ పరిశ్రమలకు అనుగుణం మానవవనరులు తయారుచేసేందుకు ఇప్పటికే స్కిల్ కాస్కేడింగ్ సిస్టం తిసుకువచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్స్ అండ్ ప్లేసెమెంట్స్ ప్రోగ్రాము ద్వారా పరిశ్రమ అవరణలోనే విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా పరిశ్రమలకు ఏ కోర్సులలో డిమాండ్ ఉందో ఆకోర్సులలో 30 -45 రోజులలో శిక్షణ ఇచ్చి మిగతా 2లో




## ఊపిరి పీల్చుకుంటున్న టీడీపీ శ్రేణులు

### మాజీ ఎమ్మెల్సీ జగదీష్, ఇంచార్జ్ కలయికతో పార్టీలో జోష్



**పార్వతీపురం, జనవరి 9, మేజర్‌న్యూస్:** టీ కప్పులో తుఫాను మాదిరి పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో అంతర్గత విభేదాలు ఒక కొలిక్కి వచ్చి సానుకూల దృక్పథంతో అందరూ కలిసి ముందుకు వెళ్లేందుకు పార్టీని నియోజకవర్గంలో విజయ పథాన్ని నడిపేందుకు నిర్ణయించుకోవడంతో కార్యకర్తల మనసులో ఆనందం వెల్లి విరిసింది. గత మిగతా 2లో

# 'గ్రేటర్' బడ్జెట్ అంకెల గారడీ!

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చు చేయకుండా దారి మళ్ళిస్తున్నారని పలువురు సభ్యులు ప్రశ్నించారు. పేరుకే బడ్జెట్ లో కేటాయింపులు చేస్తున్నారు తప్ప, వెనుకబడిన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీలకు ఖర్చు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,457.23 కోట్లతో జీవీఎంసీ బడ్జెట్ ను అధికారులు రూపొందించారు. ముసాయిదాను స్టాండింగ్ కమిటీ ఇప్పటికే ఆమోదించ డంతో కౌన్సిల్ ఆమోదముద్ర వేయడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించనున్నారు. గత ఏడాదితో పోల్చితే 2024-25 బడ్జెట్ లో ఇంజనీరింగ్ విభాగానికి కేటాయింపులు పెంచారు. మొత్తం బడ్జెట్ లో 25 శాతానికి పైగా అంటే రూ.1,366.36 కోట్లు ఇంజనీరింగ్ విభాగానికే కేటాయించడం పై సభ్యులు మండిపడ్డారు. ఇంటి పన్ను, వి ఎల్ టి, వివిధ సర్వీస్ చార్జీలు కింద రూ.665,59.00 కోట్లు ద్వారా పన్నులు వస్తాయని అంచనా వేశారు. నాన్ టాక్స్ క్రింద నీటి సరఫరా చార్జీలు, టౌన్ ప్లానింగ్ పెనాల్టీ వసూళ్లు, అద్దెలు, లీజులు, బల్క్, సెమీ బల్క్ ద్వారా వచ్చే ఆదాయం రూ.950,67.00 కోట్లు వస్తుందని అంచనా వేశారు. ఎంపీ నిధుల నుండి 100 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులనుండి రూ.586,25.00 కోట్లు వస్తుందని అంచనా వేశారు. అమృత్ నుండి రూ.312 కోట్లు, ఏ డి బీ నుండి రూ. 191,05 .00 కోట్లు వస్తుందని అంచనా వేశారు. పలు కొత్త ప్రాజె క్టులకు రూ.1,046.45 కోట్లు కేటాయింపులు చేశారు. మొత్తం బడ్జెట్ లో రూ.176.09 కోట్లు సాధారణ పరిపాలన విభాగానికి, వీధిదీపాల నిర్వహ ణకు రూ.163.65 కోట్లు, టౌన్ ప్లానింగ్ విభాగానికి రూ.63.41 కోట్లు, పార్కులు, శ్మశానాలు, సమాధుల పరి రక్షణ, అభివృద్ధికి రూ.181.35 కోట్లు, ప్రజారోగ్యానికి రూ.526.11 కోట్లు, నీటి సరఫరా విభాగానికి రూ. 359.99 కోట్లు, అమృత్ పథకానికి రూ.504 కోట్లు, ఆర్థిక సంఘం నిధులతో చేసే పనుల కోసం రూ.498.4 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్ ను విపక్షాలు ఆమోదించడం లేదని సభ నుండి వెళ్లిపోయాయి. అధికార వైసిపి పాలకవర్గ సభ్యులు మెజారిటీ తో బడ్జెట్ ను ఆమోదింపచేశారు.

### కార్పొరేటర్లకు రూ.20 వేలు గిఫ్ట్ కూపన్లు...

జీవీఎంసీ బడ్జెట్ సమావేశం నేపథ్యంలో ఒక్కో కార్పొరేటర్ కు రూ.20 వేలు విలువైన గిఫ్ట్ కూపన్ లు అందజేసినట్లు తెలిసింది.

ఏటా బడ్జెట్ సమావేశం సమయంలో కార్పొరేటర్లకు ఏదో ఒక బహుమతి ఇస్తుంటారు. గత ఏడాది రూ.15 వేలు ఇవ్వగా, ఈ ఏడాది రూ.20 వేల గిఫ్ట్ కూపన్ ఇస్తున్నట్లు తెలిసింది. ఈ కూపన్ ను సిపిఎం కార్పొరేటర్ బి గంగారావు, జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తీసుకోబోమని తిరిగి పంపించారు. ప్రజాధనాన్ని కార్పొరేటర్లు గిఫ్ట్ కార్డు ల రూపంలో వృధా చేయడంపై విశాఖ నగర ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సేవ చేస్తారని గెలిపించిన కార్పొరేటర్లు, ప్రజలు పన్నుల ద్వారా చెల్లించిన ప్రజాధనాన్ని అధ్యయన యాత్రల పేరిట పేరిట , గిఫ్ట్ కూపన్ల ద్వారా ఇలా వృధా చేయడంపై నగర ప్రజలు మండిపడుతున్నారు.

# తెన్నేటి పార్కు వద్ద ఫ్లోటింగ్ సీ బ్రిడ్జ్

(మొదటి పేజీ తరువాయి)

మీటర్లు వరకూనడుచుకుంటూ వెళ్లే అవకాశం ఉంది. ఆ మేరకు ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. వీఎంఆర్డీఏ ఒక్క రూపాయి వెచ్చించకుండా వీఎంఆర్డీఏ కి ఆపరేటర్ నుంచి ఏటా రూ. 15.3 లక్షల ఆదాయం వచ్చే ఈ ప్రాజెక్టు బంగారు బాతులాంటిదని అధికార వర్గాలు చెబుతున్నాయి. గత సంవత్సరం చవక్కాడ్ బీచ్‌లోని ఎఫ్ఎస్‌బిని పరిశీలించడానికి వీఎంఆర్డీఏకి చెందిన ఒక అధికార బృందం త్రిస్సూర్‌ని సందర్శించింది. అది పర్యాటకులను బాగా ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇదే ప్రాజెక్ట్ ను విశాఖ లో ఏర్పాటు చేయాలనుకుంటున్నట్టు అధికారులు నిర్ణయించు కున్నామన్నారు. ఈ ఎఫ్ఎస్‌బి మొత్తం 100 మీటర్ల పొడవు వంతెనగా ఉంటుంది. సముద్రం లో 15 మీటర్ల వంతెన బీచ్‌లో, మిగిలిన 85 మీటర్ల పొడవైన వంతెన సముద్రపు నీటిపై తేలుతుంది. వ్యూ పాయింట్ వంతెన చివరిలో ఉంటుంది. వంతెన వెడల్పు సుమారు మూడు మీటర్లు.

దీనిని హెచ్‌డీపీపీ మాడ్యులర్ ఫ్లోటింగ్ ఇటుకలతో నిర్మించనున్నారు. రూ. 1 కోటి వరకు నిర్మాణ వ్యయం అవుతుందని ఇంజనీరింగ్ అధికారులు అంచనా వేశారు. వీ ఎం అర్ డీ ఏ చీఫ్ ఇంజనీర్ భవానీ శంకర్ మాట్లాడుతూ "ఎఫ్ఎస్‌బికి వచ్చే సందర్శకుల సౌకర్యార్థం పర్యాటక సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 100 చదరపు గజాల బీచ్‌ఫ్రంట్ ల్యాండ్‌ను కేటాయించామన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ సెంటర్ ఫర్ స్టడీస్ మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రాజెక్ట్ రూపొందించబడుతుందనీ, ఆర్కే బీచ్, కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియం వంటి ప్రదేశాలను అధ్యయనం చేసిన తర్వాత తెన్నేటి పార్క్ వద్ద ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు వివరించారు.

# 7 గ్యారంటీలతో ఏపిలో అధికారంలోకి వస్తాం

విశాఖపట్నం జనవరి 9, మేజర్‌న్యూస్ :దేశంలో ఎన్‌డీఏ కూటమి మాదిరిగా రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. నగర అధ్యక్షుడు గొంపా గోవింద్ రాజు ఆధ్వర్యంలో నగరంలోని మేఘాలయ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా, పోలవరం ఎందుకు సాధించలేకపోయారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షించుకోలేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉండడం దారుణమన్నారు. భారత జూడో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ నడుస్తున్నారని చెప్పారు. భారతదేశంలో అసమానతలు పెరుగుతున్నాయని చెప్పారు. దేశ వ్యాప్తంగా బలపడతున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని కోరుకుంటున్నారన్నారు. తాము రాష్ట్రంలో ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో 7 గ్యారంటీలో అమరావతి, ప్రత్యేక హోదా ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ, బీసీల కులగణన, క్రైస్తవుల పరిరక్షణ, విభజన చట్టంలో హామీలు తదితర అంశాలతో ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. జనవరి 14వ తేదీ నుండి భారత్ జూడో యాత్ర మణిపూర్లో ప్రారంభమై 66 రోజులపాటు ఈ న్యాయ యాత్ర జరగనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడానికి 6700 కిలోమీటర్లు న్యాయయాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జేడీ శీలం, పీసీసి వర్కింగ్ కమిటీ సభ్యుడు కొప్పుల రాజు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతోపాటు విశాఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్రావు, వర్జిపర్తి శ్రీనివాసరావు, కస్తూరి వెంకట్రావు, ఎం. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ పయనమెటు!

(మొదటి పేజీ తరువాయి)

పెందుర్తి నుంచి టీడీపీ తరఫున పోటీ చేసిన అమర్ తల్లి నాగమణికి కూడా 45 శాతం ఓట్లు అంటే లక్షా 14 వేల ఓట్లు వచ్చాయి. స్వల్ప తేడాతో ఆ ఎన్నికల్లో నాగలక్ష్మి ఓడిపోయింది. తర్వాత రాజకీయంగా అనేక ఇబ్బందులు పడ్డ అమర్.. టీడీపీలో చేరి కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు.

అనంతరం 2014 ఎన్నికల సమయంలో వైసీపీలో చేరి అనకాపల్లి ఎంపిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం 2019లో అనకాపల్లి అసెంబ్లీకి పోటీ చేసి విజయం సాధించి ప్రస్తుతం మంత్రి గా ఉన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో మంత్రి అమర్ పెందుర్తి నుంచి పోటీ చేస్తే.. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే అదీప్ రాజ్ పరిస్థితి ఏంటన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే ఇప్పటికే అదీప్‌రాజును వైసీపీ అధిష్టానం బుజ్జగించినట్టు స్థానిక నేతలు చెప్పుకుంటున్నారు.

# గ్రామాల పురోభివృద్ధికి సమగ్ర ప్రణాళిక అవసరం

(మొదటి పేజీ తరువాయి)

హాజరైన జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమగ్ర అభివృద్ధి కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పటిష్టమైన ప్రణాళికలను రూపొందించాలని కోరారు. ప్రణాళికలు రూపొందిండచమే కాకుండా, వాటిని సమర్థవంతంగా అమలు చేసినప్పుడే ఫలితాలు సిద్దిస్తాయని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడు మాత్రమే చక్కని ఫలితాలను సాధించవచ్చని స్పష్టం చేశారు. ప్రణాళికలను రూపొందించేటప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన 9 అంశాలను పరిగిణనలోకి తీసుకొని, తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని, దీనికి అధికార యంత్రాంగం సంపూర్ణ సహకారం, కృషే కారణమని జెడ్‌పి ఛైర్మన్ పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను కూడా సమగ్రంగా రూపొందించి, వాటిని అమలు చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేయలని సూచించారు. ఆరోగ్యకరమైన గ్రామాలను రూపొందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. దీనికోసం పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగ్గా అమలు చేయాలని సూచించారు. అలాగే ఇంటింటికీ సురక్షిత త్రాగునీటిని అందించాలని కోరారు. గత ఏడాది జమ్ముకాశ్మీర్‌లో జరిగిన జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమానికి రాష్ట్రం తరపున తాను హాజరైన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించాలన్నా, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నా, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు చాలా అవసరమని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఒక జట్టుగా కలిసికట్టుగా కృషి చేసినప్పుడు మాత్రమే సరైన ఫలితాలు వస్తాయని సూచించారు. ప్రణాళికలను రూపొందించేటప్పుడు, క్షేత్రస్థాయిలో వార్డు సభ్యుల అభిప్రాయాలను సైతం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. దీనికోసం ముందుగా అందిరకీ పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని కోరారు. జెడ్‌పి సిఇఒ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమం ఉద్దేశాన్ని, అభివృద్ధి ప్రణాళికలను రూపొందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన 9 అంశాలను వివరించారు. ప్రజా ప్రణాళిక ఉద్యమంలో భాగంగా వివిధ స్థాయిల్లో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రాజా, టిఓటిలుగా ఎంపికైన ఎంపిడిఓలు, ఇఓ పిఆర్‌డిలు, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈలు, పంచాయితీ కార్యదర్శులు, తాశిల్దార్లు, జెడ్‌పి సిబ్బంది పాల్గొన్నారు

# నైపుణ్యాలను కల్పించడంలో ఏపీ ప్రథమం

(మొదటి పేజీ తరువాయి)

అదే పరిశ్రమలో ఉపాధి కల్పిచడం జరుగుతుందని వెల్లడించారు. రానున్న రోజులలో మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీస్ లోనే కాకుండా ఐ.టి, సర్వీస్ సెక్టార్లలో శిక్షణలను ఉధృతం చేస్తామని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి%ఙ% సీఈఓ డాక్టర్ వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న శిక్షణల గురించి పరిశ్రమల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆంధ్ర ప్రదేశ్ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎటువంటి శిక్షణ అయినా ఇవ్వటానికి సిద్ధంగా ఉందని చెప్పారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ (ఐ.సి.ఎస్.టి.పి) ప్రోగ్రాంని అన్నిపరిశ్రమలలో మొదలుపెట్టడానికి అవసరమైన మార్గదర్శాలు ఇచ్చామని వినోద్ కుమారు తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ, రీటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థతో శిక్షణ గూర్చి అవగాహనా ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ జాయింట్ కల్లెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, ఈడి దినేష్ కుమార్ , ఐ.టి.ఏపీ సంస్థ అధినేత శ్రీలక్ష్మి, రిటైల్ సెక్టార్ సి.వో.వో జేమ్స్ అర్పెల్, ఏపీ ఎస్.ఎస్.డి.సి జనరల్ మేనేజర్ గోపినాథ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఊపిరి పీల్చుకుంటున్న టీడీపీ శ్రేణులు

(మొదటి పేజీ తరువాయి)

కొంతకాలంగా మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయ్ చంద్ర ల నడుమ కొన్ని విభేదాలు పార్టీపరంగా మనస్పర్ధలు తలెత్తడంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పార్టీ పరిస్థితి తయారైన విషయం తెలిసిందే. అధిష్ఠానం ఆలోచన మేరకు నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ ఇంచార్జ్ బోనెల విజయ్ చంద్ర పెద్దల ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే, ప్రారంభ కార్యక్రమానికి కావాలనే మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అనుచర వర్గం దుమ్మా కొట్టడం తెలిసిందే, ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య ఎడబాటు పెరిగి సమాంతర కార్యక్రమాలు చేసుకోవడం కనిపించింది ఈ పరిస్థితి అధిష్టానం దృష్టిలోకి వెళ్లి ఇరువురికి పార్టీపరంగా అక్షింతలు వేయడంతో రానున్న ఎన్నికలకు ఇకమీదట ఎటువంటి తారతమ్యాలు పేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు పోవాలని లేనిపక్షంలో ఎంతటి వారిపై నైనా కఠిన చర్యలు తప్పవు అన్న ఆదేశాలు జారీ కావడంతో ఇరువర్గాలు మెత్తబడి సయోధ్యకు వచ్చినట్లు సమాచారం. అందులో భాగంగా మంగళవారం ఉదయం విజయ్ చంద్ర అనుచర వర్గంతో కలిసి ద్వారపురెడ్డి జగదీష్ ఇంటికి చేరుకొని సాదరంగా ఆహ్వానించి కార్యాలయానికి రావలసిందిగా కోరడంతో సమతించిన జగదీష్ తో పాటు ఆయన వర్గీయులు బైక్ పై ర్యాలీ జరుపుకుంటూ నూతన కార్యాలయానికి సందర్శించారు ఈ శుభ తరుణంలో ఇరు వర్గాల మధ్య పొరపర్చాలకు బేధాభిప్రాయాలకు చెక్ పెట్టి కలిసికట్టుగా ముందుకు పోవాలని అందరూ సంఘీభావంతో పార్టీ గెలుపుకు కృషి చేయాలని నిర్ణయించుకున్నారు అందులో భాగంగా బుధవారం జరగబోయే రా కదలిరా చంద్రబాబు కార్యక్రమానికి బొబ్బిలి గర్జన పేరిట ఏర్పాటుచేసిన సభకు అత్యధిక సంఖ్యలో పార్టీ నాయకులను కార్యకర్తలను కొనిపోయేందుకు సమిష్టిగా నిర్ణయం తీసుకున్నారు. చేపట్టి ఆ దిశగా కార్యాచరణ చేపట్టి కార్యక్రమం విజయవంతానికి ఇరువురు ప్రణాళిక రచించి ముందుకు పోవడంతో కార్యకర్తల్లో ఆత్మసైర్యంతో పాటు శూన్యతా భావం పోయేలా ముందు కదలడం శుభసూచకమని పలువురు పార్టీ నాయకులు సంతోషించారు.

# ప్రజల్లో అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

రూ.212836600/-లు రాబడులుగా చూపడమైనదని, మొత్తం నుండి 2023-24 సంవత్సరంనకు రూ.193487800/-, 2024-25 సంవత్సరానికి రూ.212836600/-లు జిల్లాలో %జూఔ% స్కీంల నిర్వహణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తూ ఖర్చులుగా చూపడమైనదన్నారు. జిల్లా ప్రజా పరిషత్ 2023౩24 సవరణ బడ్జెట్ పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యుఎస్ కలుపుకొని ఆదాయం రూ. 15814608566/- లు రాబడి కాగా చెల్లింపులు రూ.14463264608/- లు మిగులు బడ్జెట్ గా రూ.1351343958/-లకాగా 2024-25 అంచనా బడ్జెట్ నకు సంబంధించి రూ.12485105200/- లు రాబడి కాగా చెల్లింపులు రూ.11301633396/-లు ఖర్చు కాగా రూ.1183471804/- మిగులు బడ్జెట్ ను 1వ స్థాయి సంఘం, బడ్జెట్ సమావేశమునకు హాజరై బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదింప చేశారు.అంతకు ముందు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్డబ్ల్యుఎస్, రిజిస్ట్రేషన్ల స్టాంప్స్, శాఖలకు సంబంధించి అధికారులు సమావేశంలో బడ్జెట్ సవరణ, అంచనాలను చదివి వినిపించారు. ముందుగా ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు ఎచ్చెర్ల వెంకట సూర్యనారాయణకు ఒక్క నిమిషం మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమానికి జడ్పీ సీఈఓ ఆర్. వెంకట్రామన్, జిల్లా స్టాంపులు అండ్ రిజిస్ట్రార్ కె. మన్మధరావు, పిఐయు డివిజన్ ఇఇ గిరిధర్, శ్రీకాకుళం ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఇ, జడ్పీటీసీ సభ్యులు, సంబంధిత జిల్లా అధికారులు, జడ్పీ సూపరింటెండెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయి వినీత్ విద్యాసంస్థలో సంక్రాంతి సంబరాలు

**- ఆకట్టుకున్న సాంస్కృతి సాంప్రదాయ మైుషాధారణలు**

**- కేరింతలలో చిన్నారులు**

**వజ్రపుకొత్తూరు/ సంతబొమ్మాళి, జనవరి 9, మేజర్‌న్యూస్:** తెలుగువారు సంప్రదాయంగా జరుపుకునే సంక్రాంతి పండుగ వజ్రపుకొత్తూరు మండలం పూండి లో సాయి వినీత్ విద్యాసంస్థలలో ముందే వచ్చింది. సాయి వినీత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి పండుగలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్ పీ వైస్ చైర్మన్ పాలిన శ్రావణి శ్రీనివాస్, ప్రత్యేక అతిథులుగా గోవిందపురం సర్పంచ్ పాలినరమ్య చిరంజీవి, పెద్ద మురహరిపురం సర్పంచ్ గోరకల వసంత స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచీకరణ పెరిగిన సాంకేతిక యుగంలో మన సంస్కృతి సంప్రదా యాలు మర్చిపోతున్నామన్నా రు. సా యి వినీత్ విద్యాసంస్థలు వీటిని గుర్తు చేసి భవిష్యత్తు తరాలకు తెలియజే స్తున్నాయని కొనియాడారు. అలాగే విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టత, మన సంస్కృతి, సాంప్రదాయాల ప్రత్యేకతలను వివరించారు. అంతకంటే ముందు భోగి మంటలు, గాలిపటాలు ఎగరవేయుట, గంగిరెద్దు ఆట, దూ.. దూ.. బసవన్న, చిన్నారులకు భోగి పళ్ళు, తప్పిటగుళ్ళు, బొమ్మల కొలువు పండగ, ముగ్గుల పోటీలు వాటి కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందించారు. విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేశారు. విందు భోజన అనంతరం విద్యార్థులచే ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి విశిష్టత భావితరాలకు తెలియజేసేందుకు ఈ వేడుకలు నిర్వహించినట్లు సాయి వినీత్ విద్య సంస్థల మేనేజ్మెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ డాక్టర్ చాపర సాయి వినీత్, డాక్టర్ చాపర కోదండరావు, డాక్టర్ కొత్తకోట లీల( డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ (విఆర్ ), మేనేజ్మెంట్ అండ్ స్టాఫ్, స్కూల్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, డైట్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ రోడ్ పనులు శంఖుస్థాపన



**టెక్కలి, జనవరి 9, మేజర్‌న్యూస్:** మంగళవారం టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం లో మూలపేట గ్రామంలోఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణం లో భాగంగా టెక్కలి నుండి మూల పేట పోర్టు వరకు నిర్మించబడిన 100 మీటర్స్ రోడ్డు నిర్మాణం పనులకు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భాగంగా ఎం ఎల్ సి దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోడ్ పనులు అత్యంత వేగవంతం గా పూర్తి చేయాలని దాని టెక్కలి లోపల ఉండే స్థానికులకు,మరియు వ్యాపార కార్యక్రమాలకు ట్రాపిక్ సమస్య తీరుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణం చేపడుతున్న విశ్వసముద్రం కంపెనీ యాజమాన్యం శంకర్, చక్రవర్తి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి పాదయాత్ర - ఈనాడు సంక్షేమ పాలనకు సోపానం



**నందిగాం, జనవరి 9, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయి నుంచి ఇచ్చాపురం వరకు నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా నందిగాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, వైఎస్ఆర్సిపి నాయకులు పాలాభిషేకం చేశారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ 100% పూర్తి చేశారని తెలిపారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంక్షేమ పథకాలు ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకువెళ్లి వారిని చైతన్యపరిచి జగన్మోహన్ రెడ్డి విజయానికి కార్యకర్తలంతా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తమీరిఫల్గునరావు, జేసిఎస్ మండల కన్వీనర్ జద్యాడ జయరాం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్ నందిగాం ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు, లవునిపల్లి ధనరాజ్, బార్నాన బాలకృష్ణ, పూడి తిరుపతిరావు, రోణంకి ధర్మారావు, సర్పంచులు కణితి. నారాయణమూర్తి, తమిరి దేవేంద్రరావు, రోణంకి బాబురావు, బొంగి హనుమంతరావు, దీర్ఘాసి కృష్ణమూర్తి, అక్కురాద లోకనాదం, నందిగాం మహేష్, బార్నాన జోగారావు, కనితి గిరి, రత్నాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోతనపూడి అగ్రహారంలో పర్యటించిన జనసేన నాయకులు



**వి మాడుగుల, జనవరి 9, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారం పంచాయతీలో జనసేన జెండాను పోతనపూడి జనసేన ఆధ్వర్యంలో మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కోరుకొండ సాంబమూర్తి తొ గ్రామం లో ఉన్న పలు సమస్యల కోసం మాట్లాడి తెలుసుకుని గ్రామంలో జరుగుతున్న ఆంజనేయస్వామి వార్షికోత్సవంకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని ఆలయం తరఫున జరుగుతున్న అన్నదాన వితరణకు 3000 రూపాయలను గ్రామ ఉపసర్పంచ్ పడాల నారాయణమూర్తికి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతనపూడి గ్రామ జనసేన నాయకులు బంటు నాగరాజు, పడాల శ్రీనివాస్, నాగరాజు, అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్ మాడుగుల మండల జనసేన నాయకులు గట్రెడ్డి శివాజీ, కోన శ్రీను, . గుమ్మాల అప్పల నాయుడు, మాతాజీ చింతలురు కాంతారావు, కాలంగి మూర్తి, తలారి రమేష్, సాయి, నరేష్. నారాయణరావు, నాయుడు, దేవి, వెంక నాయుడు, దివాణం, వంశీకృష్ణ, కొట్టి రాము, గోపాలం, సబ్బవరం నారాయణరావు, నానాజీ, రామారావు, పడాల శ్రీనివాస్, మైచర్ల నాగరాజు, మల్ల వరహాలబాబు, మాడుగుల మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఆగని..వైసీపీలో చేరికలు

## మున్సిపాలిటీలో పంజా విసిరిన ఎమ్మెల్యే వర్గం

**పార్వతిపురం రూరల్, జనవరి 9, మేజర్‌న్యూస్:** ఒక దశలో మున్సిపాలిటీలో పార్టీ పరంగా కాస్త వెనుకడుగులో ఉన్న వైసిపి నాయకత్వం తన పంజా విసిరింది. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో గల 30 వార్డులను కూడా ఎక్కడికి అక్కడ ప్రజలు వైసిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. ఆయా కౌన్సిలర్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు ఎమ్మెల్యే అధ్యక్ష ఆధ్వర్యంలో జగన్ గూటికి చేరుకుంటున్నారు. ఇందులో కొంతమంది ఆ పార్టీ సానుభూతిపరులు కాగా మరికొన్ని వార్డుల్లో ప్రతిపక్షానికి చెందిన కార్యకర్తలు నాయకులు వైసిపి తీర్థం పుచ్చుకోవడం చూస్తుంటే రానున్న ఎన్నికల్లో రెండోసారి పార్వతిపురం నియోజకవర్గంలో ఫ్యాన్ గాలి వేర్చడం పక్కాగా కనిపిస్తుంది. అయితే తామేమి తక్కువ కాదన్నట్టు తెదేపా నాయకులు కూడా క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ మొండి విధానం కొన్నిచోట్ల వారి గూటికి లాక్కొని ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికే పట్టణంలోని మేదరి సంఘం లోని కొందరు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే ఇదిలా ఉంటే వైసిపి నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎక్కడికి అక్కడ ప్రజల్లో పార్టీలో చేర్పించుకుంటూ ఉంటున్నారు ఇదే చూస్తుంటే రానున్న రోజుల్లో ఇరు పార్టీల మధ్య హోరాహోరి పోటీ తప్పదన్న మాట. ఎన్నికలవేళప్రజలకు మంచి చేసి , ఇచ్చిన హామీలు అమలు చేసే నాయకుడుకు విజయం తథ్యం.

# వైయస్సార్ కుటుంబీకులకు సువర్ణ అక్షరాలతో లిఖించ తగిన రోజు

**- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ**



**రావికమతం, జనవరి 9, మేజర్‌న్యూస్:** ప్రజా సంకల్ప యాత్ర ముగింపు నేటికీ ఐదేళ్లు నిండయని ఈరోజు వైయస్సార్ పార్టీ సభ్యులకు సంక్రాంతికి మించిన పండగని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆశభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మండలంలో తట్టబందలో నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ తన తండ్రి మరణం తట్టుకోలేని అభిమానులను ఓదార్చడానికి ఆటంకాలు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి మనస్థాపానికి గురై పార్టీ హై కమాండ్ ను ఎదిరించి ఓదార్పు యాత్రతో పాటు ప్రజా సంకల్ప యాత్రను చేపట్టిన జగన్మోహన్ రెడ్డి 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి 2019 జనవరి 9న ముగించిన విషయం తెలిసిందేనన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక వైఎస్ఆర్సిపి కార్యకర్త పండగ చేసుకో తగ్గ రోజన్నారు . పాదయాత్ర లో రైతన్నల ఆత్మఘోష, రిక్షావాలా ఎదుర్కొంటున్న చెమట బిందువుల ఆక్రందన మహిళల ఆవేదన, టైలర్ ల దినస్థితి ఆటోవాలా కష్టాన్ని స్వయంగా చూసి చలించిన ఆయన తాడిత పీడిత అణగారిన వర్గాల సంక్షేమానికి నవరత్నాలతో కూడిన మేనిఫెస్టో తయారుచేసి అధికారంలోకి వచ్చాక తూచా తప్పకుండా అమలు చేసి మడమ తిప్పని నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు ఇది వైఎస్ఆర్సిపి కుటుంబం అంతటికీ సంక్రాంతికి మించిన పండగన్నారు. దొండపూడిలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా 422 కోట్లతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి ఈనెల 19న జాతికి అంకితం చేస్తున్న సందర్భంగా రాజ్యాంగ నిర్మాతకు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జేజేలు పలకాలని పిలుపునిచ్చారు . అంతకుముందు ఆయన సుమారు 9 కోట్ల రూపాయలతో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పి పొన్నవోలు లో విలేజ్ హెల్త్ క్లినిక్, జెడ్ బెన్నవరం లో సచివాలయ భవనం, ఇంటింటికి కొలాయి పథకం దొండపూడి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ తట్టబంద గ్రామంలో గ్రామ సచివాలయం విలేజ్ హెల్త్ క్లినిక్ మరుపాకలో రైతు భరోసా కేంద్రం కే బి పి అగ్రహారంలో విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పి కొండలు సర్పంచ్ విరోతి రాజారావు దొండపూడి సర్పంచ్, కట్టబంద సర్పంచ్ గోకి వాడ రమణ చోడవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజాన నర్సింహులు కేబీపీ అగ్రహారం సర్పంచ్ ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు ముక్కా మహాలక్ష్మి నాయుడు సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు కొత్తకోట పిఏసిఎస్ అధ్యక్షులు గుమ్మిడి సత్యదేవ కొత్తకోట ఉపసర్పంచ్ పూడి దేవా తదితరులు పాల్గొన్నారు.

# అట్టడిగిన అంగన్వాడీల ఆందోళన 'జైల్ భరో' అరెస్టులు

**పాడేరు,జనవరి 9,మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడంపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్ర రూపం దాల్చింది. రాష్ట్ర వ్యాప్తంగా జైలు భరో కార్యక్రమానికి పిలుపునిచ్చారు దింతో ఒక సారిగా ఉద్యమం ఉధృత స్థాయి కి చేరుకొంది. ఇందులో భాగంగా మంగళవారం పాడేరు ఐటిడిఎ గేటు వద్ద అంగన్వాడీ లు, సమగ్రశిక్షా ఉద్యోగులకు,సిఐటియు మద్దతుతో అన్ని కార్మిక సంఘాలు జైల్‌భరోకు పిలుపునిచ్చాయి. వైఎస్ జగన్ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతోఆర్ టి సి కంప్లెక్స్ అట్టడింది. భారీ సంఖ్యలో పోలీసులు మొహరించి అరెస్టు కు రంగం సిద్ధం చేశారు.కొంత సేపు పోలీసులకు, అంగన్వాడీ కార్యకర్తలకు మధ్య వాగ్వి వాదం జరగడం దింతో ఉదృత పరిస్థితి నెలకొని రోడ్డు రవాణా స్థంభించింది.పోలీసులు ముందస్తు అరెస్టుగా దీక్ష శిబిరం నుండి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమా మహేశ్వరరావు, సీఐటీయూ నాయకులు సుందర్ రావు, అంగన్వాడీ నాయకులు కె. భాగ్య లక్ష్మి, గిరిజన సంఘం నాయకులు బొజ్జన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు చిన్నారావు అంగన్వాడీ, ఆశా, వివోఏ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు..వీరి అరెస్టుకు నిరసిస్తూ మిగతా అంగన్వాడీ లు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఎస్మా ప్రయోగించిన బయపెడేది లేదని,



తమ ఉద్యోగాలు పోయిన పర్వాలేదని, ఆందోళనవిరమిచేది లేదని, అక్రమ అరెస్టులతో ఉద్యమని అణచివేయాలని చుస్తే కూడా బయపడమని హెచ్చరించారు. ఎప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృత%ూ% చేస్తామని హెచ్చరించారు.



## వీరి వీరిగా విరాళలు ఇచ్చి పార్టీ

# ఉద్యమానికి తోడ్పాడండి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

**పాడేరు, జనవరి 9, మేజర్‌న్యూస్ :**పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలపై అనునిత్యం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతానికి, ఉద్యమానికి తోడ్పాటు నివ్వాలని వీరి వీరి గా విరాళాలు ఇచ్చి ,పార్టీ ఉద్యమానికి,బలోపేతానికి సహకరించండని, సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ సహాయ కులకు కోరారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల తారుమారు సంతలో , డోర్ టు డోర్ షాపులలో విరాళాలు సేకరిస్తున్నామని ఆయన విలేకరులకు తెలిపారు. వారు మీడియాతో మాట్లాడుతూ: సిపిఐ పార్టీ బలోపేతానికి సహకరించండి అంటూ ప్రజల దగ్గర వెళ్లి విరాళాలు సేకరిస్తున్నామని , ఆ సేకరించిన విరాళాలతోనే ప్రజా సమస్యలపై ,ప్రజా ఉద్యమ నిర్మాణానికి , ఖర్చు పెడుతుంటామని, అందుకే ప్రజలే విరాళాలు ఇచ్చి ప్రజా ఉద్యమానికి తోడ్పడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు కూడా.రాధాకృష్ణ. సెగ్గె. లక్ష్మణరావు , డి.విమలమ్మ జల్లి. రాజబాబు, సింహాచలం, ఎం లక్ష్మణరావు, రాజశేఖర్, చంటిబాబు, ఎస్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించమంటే అరెస్టులు చేయడం న్యాయమా

**దుంబ్రిగుడ ,జనవరి 9,మేజర్‌న్యూస్ :-** విజయవాడ ధర్నా చౌక్ వద్ద 36 గంటల దీక్షకు భగ్నం చేస్తూ యుటిఎఫ్ అధినాయకత్వాన్ని, కార్యకర్తలను దీక్షాస్థలికి వెళ్ళనీయకుండా ఎక్కడికక్కడ అడ్డుకోవడం, నిర్బంధించడం, అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని స్థానిక మండల అధ్యక్ష, ప్రధాకార్యదర్శి కే రాజారావు, ఎస్ బాలకృష్ణ మంగళవారం ప్రకటనలో ఖండించారు. ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డిఏలు, పిఆర్సి బకాయిలు, పిఎఫ్ లోన్లు తదితర ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు, దీంతోపాటు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తాలూకా, జిల్లా కేంద్రాల్లో నిరసన చేపట్టి 9,10 తేదీల్లో రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు తమ నిరసన గళాన్ని వినిపించేందుకు విజయవాడ చేరుకున్న యూటీఎఫ్ ఉపాధ్యాయులను అరెస్టులు చేయడం సరికాదన్నారు. క్షణమే వారిని బేషరతుగా విడుదల చేసి పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావలసిన సొమ్మును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యవర్గం పాల్గొన్నారు

## 29వ రోజుకు అంగన్వాడిల సమ్మె



**దుంబ్రిగుడ ,జనవరి 9,మేజర్‌న్యూస్ :-** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్మికులు చేపడుతున్న సమ్మె మంగళవారానికి 29 వ రోజుకు చేరుకుంది .ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హైవే రోడ్డు యూనియన్ బ్యాంక్ జంక్షన్ వద్ద కార్మికులు ధర్నా చేపట్టారు. సమస్యలు పరిష్కరించాల్సింది పోయి ఏటువంటి బెదిరింపులకు పాల్పడిన వెనక్కి తగ్గేది లేదని అంగన్వాడీ కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, అంగన్వాడి కార్మికులు ,హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితుడుకు ఆర్థిక సహాయం అందించిన దగ్గుపల్లి



పాయకరావుపేట డిసెంబర్ 9 మేజర్ న్యూస్:మండలంలోని రాజవరం గ్రామ శివారు గజపతినగరం గ్రామం ఎస్.సి కాలనీలో వారం రోజుల క్రితం అగ్ని ప్రమాదం సంభవించి ఇంటిని కోల్పోయిన కాకాడ కొండయ్యను వైకాపా మండల అధ్యక్షుడు,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు ఆదేశాలు మేరకు వైకాపా జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా పరామర్శించి కొన్ని నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు,బియ్యం ,కూరగాయలు అందించారు.అలాగే ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే విధంగా అధికారులతో మాట్లాడతానని బాధితుడుకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాకాడ కృష్ణ, శివకుమార్,పాయకరావుపేట వార్డు మెంబర్ సన్యాసిరావు,గుల్ల నాగు,నూకరాజు,త్రినాథ్,ఏడిది కృష్ణ,ఏడిది నాగరాజు,దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు



**పాయకరావుపేట జనవరి 9 మేజర్ న్యూస్:**ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను పాయకరావుపేట పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు.వివరాల ప్రకారం పాయకరావుపేట ఎస్.ఐ జోగారావుకు అందిన పక్క సమాచారం మేరకు తమ సిబ్బందితో మంగవరం గ్రామంలో దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం అమ్ముతున్న గీశాల లక్ష్మి,గీశాల శివ అను వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి సుమారు రూ. 13,250 విలువ గల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు ఎస్.ఐ జోగారావు వారి పై కేసు నమోదు చేసి ఎలమంచిలి కోర్టుకు పంపించడం జరిగింది.

## టీడీపీ హయాంలో అన్ని శాఖల్లో కాళీ పోస్టులను భర్తీ చేశాము

### గెలుపు తథ్యం, మాజీ మంత్రి, పార్లమెంట్ అధ్యక్షులు కిడారి. శ్రావణ్ కుమార్



**పాడేరు,జనవరి 9,మేజర్‌న్యూస్ :** టీడీపీ హయాంలో ఖాళీగాఉన్న అన్ని ప్రభుత్వశాఖలో పోస్టులు భర్తీ చేశామని రాబోయే రోజుల్లో టీడీపీ ప్రభుత్వమే రాబోతుందని మర్రిని పోస్టులు భర్తీ చేయబోతామణి మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ కిడారి. శ్రావణ్ కుమార్ పాడేరులో తన క్యాంప్ కార్యాలయంలో మీడియతోసమావేశం స్పష్టం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిరుద్యోగ యువతను మోసం చేసిందని, కనీసం ఒక్క డిఎస్సి నైనా తియ్యలేని దౌర్భాగ్య స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని, యువతకు మోసపూరిత ప్రకటనలు చేస్తూ చీకట్లో యువత భవిష్యత్తు నాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం హయాంలో అన్ని శాఖల్లో కాళీ పోస్టులను భర్తీ చేశామని అన్నారు.వైసిపి హయాంలో వాలెంటర్స్ తప్ప ఏమి చెయ్యలేదని, ఇటు రైతులకు కూడా భారంగా తయారయ్యిందని రైతులకు ఎటువంటి సహకారం కూడా అందించలేని దుస్థిలో ఈ ప్రభుత్వం ఉందని, ఇరిగేషన్ ప్రాజెక్టలను పూర్తిగా విస్మరించ్చిందని, ఇది సంక్షేమ ప్రభుత్వం కాదని సంక్షోభ ప్రభుత్వమని, అన్ని రకాల పన్నులు పెంచిందే తప్ప సంపద సృష్టించే ఆలోచన చేయక అప్పుల ఉబ్బిల్లో రాష్ట్రాని ముంచిందని గుర్తు చేశారు.హైదరాబాద్ లాంటి నగరానికి నాడు ఎంతో అభివృధి చేసారని, ఏపీ లో సంపద సృష్టించలన్న, అభివృధి చెయ్యాలన్న అది ఒక్క చంద్రబాబునాయుడు కు సాధ్యమని అన్నారు. అలాగే అన్న క్యాంటిన్ ఎత్తేసి పేదవాడికి అన్నం లేకుండా చేసాడని, సంక్రాతి, క్రిష్మస్ కానుకలురద్దు చేసి పండగలకు సంతోషం లేకుండా చేసాడని , పెళ్లి కనుక చంద్రన్న భీమా, బెస్ట్ ఎవ్వా వాబుల్ స్కూల్ స్కీమ్ ఎత్తి పేద విద్యార్థుల జీవితాలు నాశనం చేసారని , పీజు రియాంబర్స్ మెంట్ ఎత్తేసి పీజలు కట్టలేదా పేద విద్యార్థులు మధ్యలో చదువులకు దూరం అయ్యారని,ఇలా వందకు పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసినా ఘనత జగన్ మోహన్ రెడ్డి కె దక్కుతుందని అన్నారు. సామాన్యుడికి నడ్డి విరిచి విదంగా విద్యుత్ చార్జీలుపెంపు,మద్యం ధరలు, పెట్రోల్ ధరలు పెంచి ఒక్కొక్క కుటుంబం పై పెను భారం మోపడని ఆవేదన వ్యక్తం చేశారు., టిడిపి హయాంలో టిడ్కో ఇల్లు కట్టి పేదవాడికి అందించాలన్న శంకల్పన్ని వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కి అదే టిడ్కోఇళ్లపై రుణాలు తీసుకొందని గుర్తుచేసారు. ఎన్నికల ముందు సిపిఎస్ రద్దు, ప్రత్యేక హొదా, మద్యపాన నిషేధం, అమరావతే రాజధాని అని, కాంట్రాక్టు- అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీలు ఏమాయ్యని ప్రశించారు. విశ్వాస నియత అంటే ఇదేనా అని మడమ తిప్పక పోవడం అంటే ఇదేనా అని జగన్ ప్రభుత్వం పై ద్వాజం ఎత్తరు. వైసిపి ప్రభుత్వం 95 శాతం ప్రజల మద్దతు కోల్పోందని, ఓటమి భయంతోనే ఎమ్మెల్యే, ఎంపీలను నియోజకవర్గలలో మారుస్తుందని ఇటువంటి సంప్రదాయాలు ఏ ప్రభుత్వం చేయలేదని,జగన్ ఎన్ని కుతంత్రాలు చేసిన ప్రజల మద్దతు తో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చెయ్యనున్నా మనిఅయన అన్నారు.

# జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉంటే ఊరంతా సంక్షేమమే

### మాటలప్రభుత్వంకాదుచేతల ప్రభుత్వం ఇచ్చినమాటకన్నాఎక్కువ సంక్షేమ పథకాలుఅందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదే



గరుగుబిల్లి,జనవరి9,మేజర్ న్యూస్: జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగాఉంటే ఊరం తాసంక్షేమమే,ఇల్లంతాసంతోష మేనని.... మాజీఉపముఖ్య మంత్రి,కురుపాంనియోజకవర్గ శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణిఅన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అధ్యక్షతన ప్రభుత్వం పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ప్రభుత్వం పెంచిన పింఛన్లతో పాటు,నూత నంగా మంజూరు చేసిన పింఛ న్లను ఎమ్మెల్యేపుష్పశ్రీవాణి పంపిణీచేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దశలవారీగా పింఛన్లు పెంపుపై ఇచ్చిన మాట ను ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి నిలబెట్టు కోవడంతో పాటు,పార్టీల కతీ తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేసిన ఘనత వైయస్ జగన్మో హన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డికేదక్కుతుం దని ఈసందర్భంగా పేర్కొన్నా రు.గతంలో ఏప్రభుత్వము అందించలేని సంక్షేమ పథకా లను సీఎం జగన్మోహన్ రెడ్డిఅందిస్తున్నారన్నారు. అలాంటి నాయకుడు సీఎంగా ఉంటే ప్రతిఇల్లు సుభిక్షంగా ఉంటుందన్నారు.అదేవిధంగా గత ప్రభుత్వం హయాంలో పింఛన్ మంజూరు కావాలంటే కార్యాలయాలు చుట్టూ తిర గాల్సిన పరిస్థితి ఉండేదని అయితే ముఖ్యమంత్రిగా జగ న్మోహన్ రెడ్డి అధికారములోకి వచ్చిన తర్వాత అర్హులుఅయి తే చాలు పెన్షన్లు,రేషన్ కార్డులు ఇంటిస్థలాలతో పాటు సంక్షేమ పథకాలుఅందించడం జరుగు తుందన్నారు.ఈకార్యక్రమంలో మండలపరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడు తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందు మతి,రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు,(మహేష్) నాగూరు సర్పంచ్ కేతిరెడ్డి శిరీష,దళాయివలస సర్పంచ్ గులిపల్లి నారాయణ మ్మ,స్థానిక ఎంపీడీవో జి పైడి తల్లి,కార్యాలయఏవో ఎన్ అర్జునరావు,పిఎసిఎస్ అధ్యక్షు లు బత్తల పకీరునాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు రౌతు రామినాయుడు, నల్ల శ్రీరాములునాయుడు, గొట్టాపు తేజేశ్వరరావు, బోను వాగ్దేవి అంబటి గౌరునాయు డు, ముదిలి గౌరునాయుడు, కేతిరెడ్డి అచ్యుతరావు,బోను చంద్రశేఖరరావు,మండల శంక ర్రావు,అక్కేన వెంకటనాయు డు,గులిపల్లి శ్రీనివాసునాయు డు, బాణాల సురేష్, పెద్దింటి శ్రీధర్, చింతల మల్లినాయు డు,దేవాతి జోజి, గ్రామపంచా యతీ కార్యద ర్శులు చింతల వెంకటకురిమినాయుడు, తిరు పతి భాస్కరరావు,రంభ శశిభూషణరావు,సూరి శ్రీని వాసరావు, ఎంపీడీవో కార్యా లయ సిబ్బంది గులిపల్లి ప్రవీణ్ కుమార్, గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్, రామిశెట్టి నిర్మల దితరులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో.. జి.మాడుగుల తారుమారు (పండుగ) సంత..

### భారీగా తరలివచ్చిన గిరిజనులు. వ్యాపారులు ఎక్కడికి అక్కడే పోలీస్ గస్తీ ఏర్పాట్లు సంతలో పాల్గొన్న పాడేరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త విశ్వేశ్వరరాజు



**పాడేరు, జనవరి 9, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలో జరిగిన తారుమారు సంత పండగ వాతావరణం తలపించింది. ఎన్నో సంవత్సరాల క్రితం నుండి ఆనవాయితీగా వస్తున్న తారుమారు సంతకు గిరిజనులు, వ్యాపారస్తులు, మైదాన వ్యాపారస్తులు అధికంగా వచ్చి వ్యాపార లావాదేవీలు కొనసాగించారు. ప్రతి ఏడాది కీర్తిశేషులు ఎం. వెంకటరాజు ఘాట్ వద్ద తారుమారు సంత నిర్వహిస్తూ ఉంటారు. ప్రతి మంగళవారం జి మాడుగుల గ్రామం నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సంత బయలు వారపు సంత జరుగుతూ వస్తుంది. అయితే పండగ ముందు మంగళవారం జీ మాడుగుల మండల కేంద్రంలో తారుమారు నిర్వహించడం, ఇక్కడ ఆచారం. ఈ సంవత్సరం స్థానిక సర్పంచ్ రాంబాబు సంత నిర్వాహకులు నాగరాజు తదితరులు సంత నిర్వహణ ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి మణికుమారి భర్త వెంకటరాజు విగ్రహానికి ఆయన సోదరుడు పూలమాలలు వేసి నివాళులర్పించి సంతను ప్రారంభించారు. ఈ సంతకు మారుమూల గిరిజన ప్రాంతాల్లో కాకుండా వివిధ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల వారు ఈ సంతలో పండగకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు, పిండి వంటలు సామాగ్రి, కుండలు, కూరగాయలు పప్పు దినుసులు, పండగ కొత్త బట్టలు ఇక్కడే కొనుక్కుంటారు. గిరిజన ఆచారం ప్రకారం ఈ సంతలోనే గిరిజన కుటుంబంలో ఉన్న బంధువులకు మిత్రులకు పండుగ ఆహ్వానం పలకడ ఆచారం. ఇక్కడ బంధువులకు నమస్కారం జోరా అని మొక్కి కబుర్లు చెప్పుకుంటూ వస్తారు.. తారుమారు సంతకు ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా, చతిస్ ఘడ్, రాష్ట్రాల వ్యాపారులు ఇక్కడకు వచ్చి అమ్మకాలు సాగిస్తుంటారు. తారుమారు సంతకు వ్యాపారులు కొనుగోలుదారులు భారీగా తరలి రావడంతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన కూడళ్లలో పోలీస్ గస్తీ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేసి సఫలీకృతమయ్యారు. పోలీస్ చేసిన సేవలకు పలువురు అభినందించారు. తారుమారు సంతలో పాడేరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఎం.విశ్వేశ్వర రాజు. కార్యకర్తలు నాయకులు తో కలిసి తిరిగి సంత జరుగు తీరును పరిశీలించారు. వారికి ఇష్టమైన కొన్ని వస్తువులు కొనుగోలు చేసుకున్నారు.

## దేవాడ, ముసిరామ్‌లో వికసిత భారత్ సంకల్ప యాత్ర



**కొత్తవలస జనవరి 9, మేజర్‌న్యూస్:** :ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్. కోట బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ వై.ప్రసాద్ తెలిపారు. దేవాడ ముసిరామ్ సచివాలయం సర్పంచ్ జి. జయకుమారి, చింతల రాములమ్మ, ఎంపీటీసీ, ఓ. వరలక్ష్మి సెక్రటరీ ఎస్. చిన్నారావు, పి. శంకరరావు ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేసారు. వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు.జనధన్ యోజన పథకం, అర్హులైన మహిళలు కి ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రధానమంత్రి వందన యోజన పథకం, ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం, ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద ప్రతీ నిరుపేద మహిళ ల కి 5 లక్షలు వరకు ఉచిత ఆరోగ్య బీమా పథకం, రైతులకి పీఎం. కిసాన్ పథకం,వంటి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.ఉపాధి హామీ పథకం వేతన దారులకి 100 రోజులు పని కల్పించడం వంటి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఎస్. కోట నాయకులు సి. హెచ్. అప్పారావు, మన్యం దేముడు, పట్నాల శ్రీనివాస్ సచివాలయం సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది,%మీనూ% లు, ఏ. ఎన్. ఎమ్స్, ఆశ వర్కర్స్ బ్యాంకు సిబ్బంది,ప్రియ దర్శిని హెచ్. పి. గ్యాస్ సిబ్బంది, ద్వాక్రా మహిళలు, ఉపాధిహామీ వేతన దారులు పాల్గొన్నారు.

## వెంటనే అంగన్వాడీ సమస్యలను పరిష్కరించండి

### దారెల సర్పంచ్ పాండు రంగ స్వామీ డిమాండ్



**పాడేరు,జనవరి 9,మేజర్ న్యూస్ :**అంగన్వాడీల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిస్కారం చేయాలనీ దారెల సర్పంచ్ పాంగి. పాండు రంగ స్వామి ప్రభుత్వనికి డిమాడ్ చేశారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్ మండల, దారేల గ్రామ పంచాయతీ కొడపుట్ గ్రామంలో పర్యటించారు. అరుబయట ఆడుతున్న అంగన్వాడీ సెంటర్ కు వెళ్లే బాల బాలికలు తో ముచ్చటించారు. ఈ సంధర్భంగా అయనమీడియా తో మాట్లాడుతు.. అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నపటికి వైసిపి ప్రభుత్వనికీ చీమ కుట్టినట్టు కూడా లేదనీ, ఇంకో పక్క అంగన్వాడీ బాల బాలికలకు పౌష్టికాహారం ఎలా అందుతోందో పర్యవేక్షించే నాథుడే లేడానీ,ఒక పక్క అంగన్వాడీ సిబ్బందికి ఇంకో పక్క అంగన్వాడీ బాల బాలికలకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే తమంతా పూర్తి మద్దతునిస్తూవారి పట్ల నిలబడి ఆందోళన ఉద్రుత స్థాయి కి తీసుకోని వెళ్ళదానికి తోడ్పాడుతామని హెచ్చరించారు.

## అంబేడ్కర్ అడుగు జాడల్లో అందరూ నడవాలి

### డాక్టర్ డి.వి.జి.శంకరరావు



**పాడేరు,జనవరి 9,మేజర్‌న్యూస్ :** విజయవాడలో ఈనెల 19వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతి వనం ఆవిష్కరణ సందర్భంగా ఈ నెల 9 నుంచి 18వ తేదీ వరకు జన్ భాగీధారి కార్యక్రమాలను నిర్వహించాల్సిన సందర్భంగా, విజయనగరం ఎస్టి కమిషన్ క్యాంపు కార్యాలయంలో జన్ భాగీధారి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకర్రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమానత్వం, సామాజిక న్యాయం మరియు హక్కుల కోసం పోరాడడంలో అంబేద్కర్ చేసిన పోరాటాలు మరియు త్యాగాలు ఎంతో స్ఫూర్తిదాయకమని అంబేద్కర్ చూపించిన మార్గంలో అందరూ పయనించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఆఫీస్ సిబ్బంది మరియు గిరిజన సంఘ నాయకులు అప్పలరాజు దొర,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రిలోచికిత్సపొందుతున్న వ్యక్తికి పింఛన్ అందజేత

### వాలంటీర్‌నుఅభినందించి నసర్పంచ్ కేతిరెడ్డి శిరీష

**గరుగుబిల్లి, జనవరి 9,మేజర్‌న్యూస్:** అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి వాలంటీరు మంగళవా రం ఉదయం వృద్ధాప్య పింఛన్ ను అందజేశారు. మండల పరిధిలోని నాగూరు గ్రామానికి చెందిన అనకాపల్లి నరసింహు లు అనారోగ్య%శీ% కారణంగా పార్వతీపురం ఏరియా ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష,శ్రీచంద్రశేఖరస్వా మి ఆలయకమిటీ చైర్మన్ కేతిరెడ్డి కూర్మినాయుడు,వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి అచ్యుతరావు,అక్కేన వెంకటనాయుడులు పింఛన్ అందజేసేందుకు చర్యలు చేప ట్టారు.ఈమేరకు వాలంటీర్ అక్కేన రామ్మోహనరావు ద్వా రా ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న వ్యక్తికి వృద్ధాప్య పింఛన్ ను అందజేశారు.ఆస్పత్రికి వెళ్ళి వాలంటీర్ పెన్షన్ అందజేయ డంపట్ల సర్పంచ్ శిరీష అభినం దించారు.

## 29వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

### కాగడాల ప్రదర్శన నిర్వహించిన అంగన్వాడీలు



**గరుగుబిల్లి, జనవరి9, మేజర్‌న్యూస్:** అంగన్వాడీల సమ్మె 29వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో మండల కేంద్రంలో మంగళవారం కాగడాల ప్రదర్శ న నిర్వహించారు. ఈసదర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బివిరమణ మాట్లాడుతూ ప్రభుత్వం రోజురోజుకు అంగ న్వాడిల పట్ల నిర్బంధాన్ని ప్రయోగించడం దుర్మార్గమైన చర్యఅని విమర్శించారు. ఇప్పటికైనా అంగన్వాడిల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అంగన్వాడి ల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఈ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.అంగన్వాడీల సమ స్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమ్మె విచ్ఛిన్నానికి కుట్ర పన్నుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.ఇలాంటి ధోరణి ప్రజాస్వామ్య దేశంలో మంచిది కాదని,అంగన్వాడీల న్యాయ మైన డిమాండ్స్ పరిష్కరించా లని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ మండల నాయ కులు సీహెచ్ గౌరమ్మ,ఎం సావిత్రి,కృష్ణవేణి, లక్ష్మి, అచ్చియ్యమ్మ పాల్గొన్నారు.

# జీవీఎంసీ బడ్జెట్టులో 40 శాతం నిధులు మురికివాడల అభివృద్ధికి కేటాయించాలి!

## నివాస హక్కును ప్రాథమిక హక్కుగా రాజ్యాంగంలో చేర్చాలి!-నివాస హక్కుల పోరాట దినం జనవరి 9 సందర్భంగా జరిగిన మహాధర్నాలో వక్తల ఉద్ఘాటన

**విశాఖపట్నం, జనవరి 9 మేజర్‌న్యూస్:** జీవీఎంసీ బడ్జెట్లో 40% నిధులను అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు. నివాస హక్కుల పోరాట దినం జనవరి 9 సందర్భంగా మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం(ఎంఎన్ఎస్ఎస్ ),ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు)సంయుక్త ఆధ్వర్యంలో మహాధర్నా ను నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మి మాట్లాడుతూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మురికివాడలను సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే ఇప్పటికే ఉన్నటువంటి మున్సిపల్ చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఏపీ స్లమ్ ఇంప్రూవ్మెంట్ యాక్ట్ 1956 ప్రకారం జీవీఎంసీ పరిధిలోని మురికివాడలన్నింటినీ నోటిఫై చేయాల్సి ఉందన్నారు.అదే చట్టాన్ని ఉపయోగించి అక్కడే ఇళ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులను కల్పించి విద్య, వైద్యము, కమ్యూనిటీ హాళ్లు తదితర సౌకర్యాను కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్ పై ఉందన్నారు. ఒకవేళ స్లమ్స్ ఉన్న స్థలం ప్రైవేట్ వ్యక్తులదయినట్లయితే, భూ సేకరణ చట్టం ప్రకారం తగిన పరిహారం చెల్లించి జీవీఎంసీ ఆ భూమిని సేకరించాలని డిమాండ్ చేశారు. కానీ మున్సిపల్ అధికారులు స్లమ్స్ ని నోటిఫై చేయడానికి గాని భూమిని సేకరించడానికి మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి గాని, ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి గాని ఆసక్తి చూపడం లేదన్నారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు



ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనేక ప్రభావాలకు లోనై చట్టవిరుద్ధంగా మురికివాడలను తొలగింపు, తరలింపులను చేసి బడా బాబులకి, వాటిని కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్య బట్టారు. అలాంటి వాటికి అవకాశం లేకుండా ఏపీ స్లమ్ ఇంప్రూవ్మెంట్ యాక్ట్ ని మరింత తాజాపరిచి పటిష్టంగా అమలు చేయడానికి చట్టాన్ని తగు విధంగా మార్చాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్లో 40 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వ జీవో 1040 తెలుపుతుందన్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ , లీడర్ పత్రిక సంపాదకులు వివి రమణమూర్తి జీవీఎంసీ పరిధిలో ఉన్న లేదా మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఉన్న మురికివాడలన్నింటిలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే నిధులు



ఖచ్చితంగా కేటాయించే విధంగా కొత్తగా చట్టాన్ని చేయాలన్నారుదీనిపై జీవీఎంసీ కౌన్సిల్ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాల్సిన అవసరం ఉందన్నారు. జీవీఎంసీ మేయర్ హరి వెంకట కుమారి ని కలసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గిరిధర్, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు టి శ్రీరామమూర్తి, మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం పూర్వాధ్యక్షులు కే రవి, దళిత విముక్తి కన్వీనర్ సుర్ల వెంకటరమణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కే నిర్మల బుద్దిస్టు నటరాజ్, విద్యా పరిరక్షణ కమిటీ కిశోరు, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ధర్మేందర్ రెడ్డి తదితరులు మాట్లాడారు కళాకారులు అనేక ఉత్తేజ కరమైన గేయాలు ఆలపించారు.

# నడిచే దారిని కూడా మూసేశారు సార్

## వివిధ సమస్యలతో వెల్లువెత్తిన లక్ష్మీటాకీస్ ప్రజాదర్బార్ అధికారులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే వాసుపల్లి




విశాఖపట్నం, జనవరి 9 మేజర్‌న్యూస్:నడిచే దారిని కూడా మూసేశారు సార్... అనాధను పెన్షన్ ఇప్పంచండి.. ఎమ్మెల్యే గారు.. జగనన్న ఇళ్లకు పెట్టుకుంటే కేన్సిల్ చేశారు..అంటూ వివిధ సమస్యలతో లక్ష్మీ టాకీస్ ప్రజా దర్బార్ లో వాసుపల్లికి స్థానికులు వారిగోడు విన్నవించుకున్నారు. మంగళవారం లక్ష్మీ టాకీస్ వద్ద 29, 30, 35, 39 వార్డులకు సంబంధించి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజల నుండి వినతలు స్వీకరించారు. 39వ వార్డు, చిలకపేటలో కొత్తగా వచ్చిన ఇళ్ల కోసం ప్రహరా గోడ కట్టి రోడ్డును మూసివేసి నడిచే దారిని కూడా ఆపేసారని స్థానికులు వాసుపల్లికి మొరపెట్టుకున్నారు. వెంటనే వారి ఆవేదనను ఎమ్మెల్యే వాసుపల్లి వీడియో కాల్ ద్వారా అధికారులకుతెలియపరిచారు. వివిధ సమస్యలపై ఆయా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. మండల ప్రెసిడెంట్ %డ% స్టేట్ ఫారెస్ట్ డైరెక్టర్ పీతల వాసు పుట్టినరోజు సందర్బంగా ఎమ్మెల్యే వాసుపల్లి చేతులమీదుగా కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %డ% జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

**గరుగుబిల్లి, జనవరి9, మేజర్‌న్యూస్:**ఆడుదాంఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా మండల స్థాయి ఆడుదాంఆంధ్ర ఆటల పోటీలు బుధవారం ప్రారంభం కానున్నాయని మండలపరిష త్ అభివృద్ధి అధికారిని జి పైడి తల్లి తెలిపారు.ఈమేరకు మంగళవారం స్థానిక విలేకరుల తో మండలకేంద్రంలో మండల స్థాయి ఆడుదాంఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభించడం జరుగు తుందన్నారు.ఈఆటల పోటీల ను మండలపరిషత్ అధ్యక్షు లు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనా యుడులు ప్రారంభించనున్నా రని పేర్కొన్నారు.ఆటల్లో పాల్గొ ననున్న క్రీడాకారులకు టీషర్ట్ లు,క్యాపులు,పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈమేరకు గ్రామస్థాయిలో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచినజట్లు,మండలస్థా యిలో జరగనున్న ఆడుదాం ఆంధ్ర ఆటలపోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నా రు.

# డా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్‌ను ఆవిష్కరణ

**అక్కయ్యపాలెం, జనవరి 9, మేజర్‌న్యూస్:**ఈ నెల 19 వ తేదిన విజయవాడలో జరగనున్న డా. బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ సంబందించిన పోస్టర్ ను విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు చేతుల మీదగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్,మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరరావు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతి%డ%శ్రీనివాసరావు,వావిలపల్లి ప్రసాద్,కె.వి.యన్ శశికళ,రాష్ట్ర నాయకులు కిరణ్ రాజు,పేడాడ రమణికుమారి,సీనియర్ నాయకులు,అనుబంధ



సంఘాల అధ్యక్షులు%డ%సభ్యులు,మండల ఇంచార్జ్ లు,సచివాలయం కన్వీనర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్యసమావేశంకు,ముఖ్య అతిథిగా అవంతి



**ఆనందపురం జనవరి 9 మేజర్ న్యూస్** ఆనందపురం మండలంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా భీమిలి ఎమ్మెల్యే మొత్తం శెట్టి హాజరయ్యారు ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పనితీరుపై సమీక్ష నిర్వహించే సంబంధిత అధికారుల నుండి రివ్యూలు ద్వారా పనులు సమీక్షను తెలుసుకున్నారు అనంతరం పూర్తికాని పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారుకార్యక్రమంలో ఎంపీడీవో అడపాలవరాజు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావు, ఎంపీపీ శారద ప్రియాంక, వైఎస్ ఎంపీపీలు, శ్రీను ,ధనలక్ష్మి, సర్పంచులు ఎంపిటీసీలు అధికారులు పాల్గొన్నారు.

# మీకో దండం మా సమస్యలు పరిష్కరించండి మహాప్రభో



**దేవరాపల్లి, జనవరి 9, మేజర్‌న్యూస్:** రాజ్యాంగబద్ధంగా అన్ని హక్కులు ఉన్న 1/70 చట్టం పేరుతో ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు వేధింపులు మానుకోవాలని

## - పెదగంగవరం రైతులు వేడుకోలు
## - కొనసాగుతున్న నిరసన దీక్షలు

సంక్షేమ సంఘం నాయకులు కొటాన వెంకటరమణ ఆలపించారు. న్యాయపరమైన హక్కులను అనుభవించేలా చర్యలు తీసుకోవాలని మండల కేంద్రం దేవరాపల్లికి సమీపంలోని పెద గంగవరం రైతులు చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ నిరసన దీక్షలకు వివిధ సంఘాల నాయకులు వేచలపు అప్పలనాయుడు, కోరుప్రోలు శ్రీను, కాటపల్లి అప్పారావు, రంధి వెంకటరావు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ రైతు సంక్షేమ సంఘం సభ్యులు కొట్టాన అక్కునాయుడు, తోట దేవుడు, కోటాన రాము, మిడతాడ శ్రీను, అప్పలనాయుడు, సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో వెయ్యి స్టోర్ల దిశగావృద్ధిని వేగవంతం చేస్తున్న టాటా స్టార్‌బక్స్ ప్రణాళికలు

విశాఖపట్నం: నవంబర్‌లో విడుదల చేసిన స్టార్‌బక్స్ దీర్ఘకాలిక ట్రిపుల్ షాట్ రీఇన్వెన్షన్ స్ట్రాటజీని అనుసరించి, టాటా స్టార్‌బక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు, 2028 నాటికి భారతదేశంలో 1,000 స్టోర్‌లను నిర్వహించాలి లేదా ప్రతి మూడు రోజులకు ఒక కొత్త స్టోర్ తెరవాలనే తన ఆశయాన్ని ప్రకటించింది. ఈ వ్యూహం ఉద్యోగాల కోసం స్థానిక భాగస్వాములను నైపుణ్య వంతులను చేయడం, వినియోగదారులకు ఉన్నతమైన అనుభవాన్ని అందించే కొత్త స్టోర్‌లను తెరవడం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్‌బక్స్ కస్టమర్‌లకు భారతీయ సంతతి కాఫీని ప్రచారం చేయడంపై దృష్టి పెడుతుంది.ఇప్పటికే ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గా , భారతదేశం సమున్నత స్థాయిలో ఉంది మరియు ఆర్థిక అంచనాల ప్రకారం 2030 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది, ఇది స్టార్‌బక్స్‌కు వృద్ధికి కేంద్రంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా స్టార్‌బక్స్ యొక్క అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో ఒకటిగా భారతదేశం వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగి ఉండటం తో పాటుగా మార్కెట్‌లో స్టార్‌బక్స్ దాని ఉనికిని రెట్టింపు చేస్తుంది. స్టార్‌బక్స్ కాఫీ కంపెనీ మరియు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మధ్య 50:50 జాయింట్ వెంచర్ ద్వారా, 2012లో ప్రారంభించబడిన టాటా స్టార్‌బక్స్ ఇప్పుడు 54 భారతీయ నగరాల్లో 390 స్టోర్‌లనునిర్వహిస్తుంది, దాదాపు 4,300 మంది భాగస్వాములు (ఉద్యోగులు) సగర్వంగా గ్రీన్ ఆప్రాన్ ధరిస్తున్నారు.2028 నాటికి 1,000 స్టోర్‌ల లక్ష్యాన్ని చేరుకోవడానికి కంపెనీ తన వర్క్‌ఫోర్స్‌ను రెట్టింపు చేసి సుమారు 8,600 మంది భాగస్వాములతో ప్రణాళి ప్రణాళికలు రచించినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# హిందీ భాషను శ్రద్ధతో అలవర్చుకోవాలి

## ఆదర్శ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు



**భీమునిపట్నం, జనవరి 09, మేజర్ న్యూస్ :** హిందీ రాజభాష, జాతీయ భాష అని హిందీని నేర్చుకోవడం వలన దేశంలో యువతకు అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. 49వ అంతర్జాతీయ హిందీ దినోత్సవాన్ని పురష్కరించుకొని ఉమ్మడి విశాఖ జిల్లాలో విద్యార్థులకు ఆదర్స్ హిందీ ప్రేమిమండలి భీమిలి శాఖ అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. రాష్ట్ర భాష హిందీ నేర్చుకోవలసిన ఆవశ్యకత అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలను తెలుగు, హిందీ మాధ్యమాల్లో నిర్వహించారు. సుమారుగా 300 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలను ఉద్దేశించి గంటా నూకరాజు మాట్లాడుతూ హిందీ భాషతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా యువతకు హిందీతో ఎన్నో ఉద్యోగ అవకాశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని అన్నారు. అందువలన ప్రతీ విద్యార్థి హిందీ నేర్చుకొనే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ సందర్బంగా హిందీ భాష అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తున్న కృష్ణారావు మాస్టర్ ను గంటా నూకరాజు అభినందించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం ఈనెల 10వ తారీకున మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో జరుపబడునని ఆదర్శ హిందీ ప్రేమి మండలి వ్యవస్థాపకుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు తెలియజేసారు.

# పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలువేయించాలి

## టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ మహేష్

**గరుగుబిల్లి,జనవరి9,మేజర్ న్యూస్:** పాడి రైతులు పశువు లకు గాలికుంటువ్యాధి నివా రణ టీకా కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని మండ ల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు(మహేష్)అ న్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో మంగళ వారంజాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండల పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధిటీకాల కార్యక్రమమును సర్పంచ్ మహేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలికుంటువ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని పేర్కొన్నారు.గాలికుంటువ్యాధి నివారణకు సంబంధించి పశు వులకు టీకాలు వేయడంఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. అదేవిధంగా వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు.ఈకార్యక్రమాన్ని రైతు లు సద్వినియోగం చేసుకో వాలని



కోరారు.ఈకార్యక్రమం లో రావుపల్లి రైతు భరోసా కేంద్రం పశువైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# జగతా శ్రీనివాసును పరామర్శించిన పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు



**పాయకరావుపేట జనవరి 9, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఇటీవలే ఆరోగ్యం బాగోక హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి తిరిగివచ్చారు.విషయం తెలుసుకున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మంగళవారం జగతా శ్రీనివాస్ ఇంటికి వచ్చి కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యానికి సంబంధించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు.జగతా శ్రీనివాస త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# శ్రీ ప్రకాష్ లో ఘనంగా 47వ వార్షికోత్సవ జోష్ వేడుకలు



**పాయకరావుపేట జనవరి 9 మేజర్ న్యూస్:**శ్రీ ప్రకాష్ లో 47వ వార్షికోత్సవ జోష్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవస్థాపకులు,ఛైర్మన్ బి.ఎస్.సి.పి.ఎల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్,కృష్ణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) మాజీ ఛైర్మన్ బొల్లినేని కృష్ణయ్య,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డా.కూరపాటి కృష్ణయ్య,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రత్యేక కార్యదర్శి కె.లక్ష్మీ నారాయణ ఐ.ఏ.ఎస్,సెకోబెక్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కొడాలి కేశవరావు,మేనేజింగ్ డైరెక్టర్ అడ్వాన్స్ మైనింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ నాదెళ్ల వెంకట సుబ్బారావు,మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ ఇండస్ట్రీస్ వై.వి.ఎస్ చలపతిరావు హాజరయ్యారు.జాతీయ స్థాయి పోటీలలో మరియు పరీక్షల నందు గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతి అందచేశారు. హాజరైన అతిథులకు విద్యా సంస్థల అధినేత సి.హెచ్.వి.కె నరసింహారావు,శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటి ప్రెసిడెంట్ డా.కంటిపూడి నరేంద్రబాబు,విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సి.హెచ్.విజయ్ ప్రకాష్ జ్ఞాపికలను అందచేశారు. విద్యార్థులు ప్రదర్శించిన యోగా, పిరమిడ్స్ జుంబా డాన్స్ ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ జోష్ కార్యక్రమంలో సుమారు 1500 మంది విద్యార్థులు ప్రదర్శన ఇవ్వగా, కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందంతో పాటుగా తుని మరియు పాయకరావుపేటకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# జన సైనికుడు కుటుంబానికి ఆర్థిక సాయం



**కొత్తవలస జనవరి 9 మేజర్ న్యూస్:** మండలంలోని కోనమశివాని పాలెం గ్రామానికి చెందిన మండల ఆద్యక్సులు నక్కరజు సతీష్ ట్రైన్ ఏక్సిడెంట్ లో మృతి చెందగా కుటుంబాన్ని ఆదుకుందామన ఉద్దేశంతో కొత్తవలస మండల జనసయినికులు సుమారు 70 వేల రూపాయలు చందాలు వేసుకొని కొత్తవలస లో వర్ధంతికి అన్న సంతర్పణ చేసి మిగిలిన 40 వెలు రూపాయలు కోన మసివాని పాలెం లో నివసమున్న వారి కుటుంబ సభ్యు లకు జనసేన నేతలు వబ్బిన సన్యాసి నాయుడు గొ రపల్లి రవి కుమార్ తదితరులు అధ్వర్యంలో మృతుడు తల్లికి అంద జేశారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనషేణ పార్టీ నక్కరజు సతీష్ కుటుంబానికి జీవితకాలం అండగా ఉంటామని పిల్లలకు ఉన్నత చదువులకు సహాయము చేస్తామని ఏక్ష డేన్టైల్ ఇన్సూరెన్స్ క్లైమ్ చేపిస్తమని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పభుత్వ పదకాలను వినియోగించుకోవాలి



భీమునిపట్నం రూరల్, జనవరి 09, మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గం, భీమిలి మండలం దాకమర్రి, బోడమెట్టపాలెం గ్రామాలలో కార్యదర్శులు రఘునాథ్, ప్రియాంక గార్ల అధ్వర్యంలో కేంద్ర ప్రసార సమాచార అదికారులు రొగిస్ సోది, దల్ బీర్ సింగ్, ఆర్.తారక్ ప్రసాద్, హెన్రీ రాజ్ ముఖ్య అతిధులుగాపాల్గొని కేంద్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న 17 ముఖ్యమైన పథకాలు అయిన పిఎం ఆవాస్ యోజన ద్వారా లక్షా ఎనబై వేలు, ఆయుష్మాన్ భారత్ ద్వారా కుటుంబంలో ప్రతీ ఒక్కరికి సం. నకు 5 లక్షల వరకు ఉచిత వైద్యం, ఉజ్వల యోజన ద్వారా 7 వేలు విలువైన స్టవ్ మరియు సిలిండర్ ఉచితంగా, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీటి సౌకర్యం, పోషన్ అభియాన్ ద్వారా పౌష్టిక విలువలున్న ఆహారాన్ని అందించడం, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా సం. నకు 6 వేలు, విశ్వకర్మ యోజన ద్వారా చేతి వృత్తి పని వారికి తక్కువ వడ్డీకి రుణాలు అందించడం , గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత బియ్యం అందించే లాంటి పదకాల అమలు తీరు ఎలా వున్నదని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పైన పేర్కొన్న పథకాలు అర్హత వున్న ప్రతీ ఒక్కరికి అందేలా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలియజేసారు. అర్హత వుండి పైన పేర్కొన్న పదకాలు ఎవరికైనా అందనట్లయితే సంబందించిన అధికారులను సంప్రదించి కేంద్ర ప్రభుత్వ పదకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల ఎంపిడిఓ జానకి, బిజేపి భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, ఎంపిపి వాసు రాజు, సర్పంచ్ చెల్లూరి పైడప్పడు, బోడమెట్టపాలెం సర్పంచ్ అప్పయ్యమ్మ, ఎం పి టి సి చెల్లూరి నగేష్, బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, బిజేపి జిల్లా కార్యదర్శి బండారు అనిల్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పి వి వి ప్రసాద రావు, నాయకులు వైసిపి మండల అధ్యక్షుడు గాదు శ్రీను, మెడికల్ అధికారులు, గాస్ డీలర్ ప్రతినిధి ఎం. రాజు, బిజేపి నాయకులు ఏలూరు ధర్మావతి, నిమ్మకాయల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ కుళాయిను ప్రారబించిన కోలగట్ల

విజయనగరం బ్యూరో జనవరి 9,మేజర్‌న్యూస్ : నగరంలో గాజులరేగ లోని సాయి నగర్ కాలనీ ప్రాంతంలో ఎన్నో ఏళ్లనాటి తాగునీటి కల సాకారం అయ్యింది. ఈరోజు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సాయి నగర్ లో నాలుగు పబ్లిక్ కుళాయిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు నడిపిల్లి ఆదినారాయణ, కణుగుల రాజా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాయి నగర్ కాలనీలో తాగునీటికి ఇబ్బందులు ఉండేవన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చొరవతో నేటికీ ఇక్కడ ప్రజలకు నీటి కష్టాలు తొలగినట్లు అయ్యిందని అన్నారు. స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు ఆయన పర్యటన చేసే సందర్భంలో తాగునీటి విషయమై స్థానికులు ఆయనకు వివరించడంతో శాశ్వత పరిష్కారానికి



హామీ ఇచ్చారన్నారు. అన్నమాట ప్రకారం ఈరోజు నాలుగు పబ్లిక్ కొళాయిలు ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే అనేక స్థానిక సమస్యల పరిష్కారానికి ఆయన చూపుతున్న చొరవ మరువరానిదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 'రా.. కదిలిరా' బహిరంగ సభను విజయవంతం చేయండి

## - జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం టౌన్ జనవరి 9(మేజర్ న్యూస్):బొబ్బిలి రాజా కాలేజ్ గ్రౌండ్స్ లో ఈ నెల 10తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న రా.. కదలిరా.. సభకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో జనసేన పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయ వంతం చేయాలనిజనసేన నేత గురాన అయ్యలు పిలుపుని చ్చారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ పాలనతో జనమంతా విసిగిపోయారని , ప్రజా పాలన రావాలని గట్టిగా కోరుకుం టున్నారని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు డుమ్మా.

**పద్మనాభం, జనవరి 9,మేజర్ న్యూస్ :** మండలంలో బి.తాళ్ల వల స గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం సర్పంచ్ చందక శ్రీను ఆధ్వర్యంలో వైద్యాధి కారులు



నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మండల స్థాయి అద్ఇకారులు డుమ్మాకొట్టారు. దీంతో కార్యక్రమం మొక్కుబడిగా సాగింది. రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేయాలని రాష్ట్ర సి.ఎం.జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా వేపట్టిన ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అటు మండల స్థాయి అధికారులు హాజరుకాలేదు. దీంతో కార్యక్రమంలో సందడి కొరవడింది. అయితే సుమారు వంద మంది రోగులు ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు, వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమం ఉద్దేశం ప్రజలకు చెప్పడానికి కూడా అధికారులు కరవయ్యారు. అలాగే మొదటి విడత సురక్షకు వచ్చిన రోగులే ఈ సారికూడా హాజరుకావడం గమనర్హం.ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ కె.పైడినాయుడు, వైద్యాధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డోర్ కర్టెన్ల చాటున ఆసుపత్రిలో డెలివరీలు..

## కొత్తవలస పిహెచ్ సీలో సిబ్బంది ఫుల్.. సౌకర్యాలు నిల్..!

**కొత్తవలస, జనవరి 9, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఫుల్ గా ఉన్నారు. వైద్య అధికారులు, ఉద్యోగులు లెక్కకు మించి ఉన్నారు. కానీ ఈ ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు మాత్రం నిల్ గా ఉన్నాయి. కనీసం గర్భిణీకి డెలివరీ చేసే సరైన లేబర్ రూమ్ కూడా ఇక్కడ సరిగా లేదంటే పాలకుల తీరు ఎలా ఉందో తేటతెల్లం అవుతోంది. ఈ కేంద్రంలో గర్భిణీకి డెలివరీ చేయాలంటే డోర్ కర్టెన్ లను చాటుగా పెట్టి, నలువైపులా వాటిని మూసి, దాన్ని ఒక రూముగా మలచి డెలివరీలు చేస్తున్నారు. ఓవైపు ప్రతీ ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలని ప్రభుత్వం చెబుతూనే, అందుకు తగ్గ వసతులు ఇక్కడ ఏర్పాటు చేయలేక పోవడం ఆందోళన కలిగిస్తోంది. సరిపడా సిబ్బంది ఉన్నా, కనీస వసతులు లేని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీరు చూస్తుంటే, అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో సున్నం అన్న చందంగా ఉంది కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి. మండలంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన గర్భిణీలకు తనిఖీలు తోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎప్పుడో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్తకు చేరడంతో ఈ పిహెచ్ సీని విజయనగరం రహదారిలో గల ఎన్జీవో భవనంలోకి మార్చారు. అయితే ఇక్కడ మౌలిక సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి . వైద్యం చేసేందుకు కనీసం ఒక బెడ్ కూడా లేకపోవడం ఇక్కడ శోచనీయం . మేజర్ పంచాయతీ పరిధిలో నిత్యము రోగులు వస్తూపోతూ ఉంటారు. సిబ్బంది, ఇద్దరు డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సరిపడా ఉన్నా, హాస్పిటల్ లో మౌలిక సదుపాయం లేక రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఈ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలని లేదంటే ప్రత్యామ్నాయంగా మరో భవనంలోకి మార్చాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమే డాక్టర్ను సంప్రదించగా మాకున్న అవకాశం మేరకే అప్పుడప్పుడుడెలివరీలు చేస్తున్నామని సౌకర్యాలు ఉన్నట్లయితే ప్రతి డెలివరీ ఇక్కడే వేస్తామని వారు తెలియజేశారు.

## దేవాడ, ముసిరామ్ లో వికసిత భారత్ సంకల్ప యాత్ర



**కొత్తవలస, జనవరి 9, మేజర్‌న్యూస్:** ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్. కోట బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ వై.ప్రసాద్ తెలిపారు. దేవాడ ముసిరామ్ సచివాలయం సర్పంచ్ జి. జయకుమారి, చింతల రాములమ్మ, ఎంపీటీసీ, ఓ. వరలక్ష్మి సెక్రటరీ ఎస్. చిన్నారావు, పి. శంకరరావు ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేసారు. వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసారు.జనధన్ యోజన పథకం, అర్హులైన మహిళలు కి ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రధానమంత్రి వందన యోజన పథకం, ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం, ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద ప్రతీ నిరుపేద మహిళ ల కి 5 లక్షలు వరకు ఉచిత ఆరోగ్య బీమా పథకం, రైతులకి పీఎం. కిసాన్ పథకం,వంటి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.ఉపాధి హామీ పథకం వేతన దారులకి 100 రోజులు పని కల్పించడం వంటి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఎస్. కోట నాయకులు సి. హెచ్. అప్పారావు, మన్యం దేముడు, పట్నాల శ్రీనివాస్ సచివాలయం సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, MLHP లు, ఏ. ఎన్. ఎమ్స్, ఆశ వర్కర్స్ బ్యాంకు సిబ్బంది,ప్రియ దర్శిని హెచ్. పి. గ్యాస్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఉపాధిహామీ వేతన దారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం



**పార్వతీపురం రూరల్, జనవరి 9, మేజర్‌న్యూస్:** సమ్మె చేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వం యొక్క పనితీరును దృష్టిలో ఉంచుకొని సమ్మెను నిర్మించాలని రానున్న రోజుల్లో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. స్థానిక చర్చి కూడాల్లో గత 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్న సర్వ శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే సందర్శించి వినతిపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని,.చలో విజయవాడ సందర్భంగా సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ఇచ్చిన హామీలకు జీవో లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెచ్ ఆర్ పాలసీ అమలు చేసి సర్వీస్ రూల్స్ రూపొందించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రక టించిన విధంగా 23% జీతాలను సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు పెంచాలని, మన్యం జిల్లాలో బకాయి ఉన్న రెండు నెలల జీతాలు వెం టనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ సమగ్ర శిక్ష ఉద్యో గుల సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని, దీనిపై ఉన్నతా ధికారులతో చర్చించి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాన ని హామీ ఇచ్చారు.లిఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మణరావు, శంకర్రావు ,ఆచారి, భాను ప్రకాష్, శాంతకుమారి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిపురం హైస్కూల్ లో సంక్రాంతి సంబరాలు



**సంతబొమ్మాళి, జనవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలో డిజిపురం జడ్పీ హైస్కూల్ లో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుగు సాంప్రదాయ దుస్తులు ధరించి, పాటశాల అవరణంతా మామిడి తోరణాలతో, రంగు రంగుల రంగవల్లికలు తో తీర్చిదిద్దారు. విద్యార్థులు వేసిన హరిదాసు, జంగమయ్య, సోదమ్మ వేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలు సంక్రాంతి, గొబ్బెమ్మ పాటలకు నృత్యప్రర్శనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కే చైతన్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మన శ్రేయోభిలాషి దాసన్నను గెలిపిద్దాం



**నరసన్నపేట, జనవరి 9, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన దివ్యాంగుల పెన్షన్లను, పెంచిన పెన్షన్లను, నూతనంగా మం జూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన మేజర్ పంచాయితీ సర్పంచ్ బుర ల్లి శంకర్. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ప్రభు త్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచిందని,అలాగే సంక్షేమ పథకాలు కూడా చక్కగా బటన్ నొక్కి నేరుగా బ్యాంక్ ఖాతాలోకి జమ చేస్తున్నారని, ప్రజలందరికీ సంక్షేమాన్ని పంచిన జగనన్నకు తోడుగా రానున్న ఎన్నికల్లో మన అందరి శ్రేయోభిలాషి దాసన్న కు అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించేందుకు మన వంతు సహకారాన్ని అందిద్దామని మేజర్ పంచాయితీ సర్పంచ్ బురల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి పతివాడ గిరీశ్వర రావు, ఎంపీటీసీ నాగవంశం శ్రీనివాస్, వార్డ్ సభ్యులు అందవరపు పాపారావు, వైఎస్సార్ సిపి కార్యకర్త పిన్నింటి రాము, వాలంటీర్లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలు

**బాడంగి, జనవరి 9, మేజర్‌న్యూస్:** ఈ నెల 10వ తేదీ నుండి 20వ తేదీ వర కు మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలను బాడంగి జిల్లా పరిషత్ హై స్కూలు మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీ వో ఆంజనేయులు తెలిపారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల స్థాయి ఆటల పోటీలకు కావలసిన ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని గతంలో సచివాలయ పరిధిలో గెలుపొందిన టీం లును మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ క్రీడలను క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తితో తీసుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జన సైనికుడు కుటుంబానికి కుటుంబానికి ఆర్థిక సాయం



**కొత్తవలస, జనవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలోని కోనమశివాని పాలెం గ్రామానికి చెందిన మండల ఆద్యక్షులు నక్కరజు సతీష్ ట్రైన్ ఏక్సిడెంట్ లో మృ తి చెందగా కుటుంబాన్ని ఆదుకుందామన ఉద్దేశంతో కొత్తవలస మండల జనస యినికులు సుమారు 70 వేల రూపాయలు చందాలు వేసుకొని కొత్తవలస లో వర్థంతికి అన్న సంతర్పణ చేసి మిగిలిన 40 వెలు రూపాయలు కోన మసివాని పా లెం లో నివసమున్న వారి కుటుంబ సభ్యు లకు జనసేన నేతలు వబ్బిన సన్యాసి నాయుడు గొ రపల్లి రవి కుమార్ తదితరులు అధ్వర్యంలో మృతుడు తల్లికి అంద జేశారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనషేణ పార్టీ నక్కరజు సతీష్ కుటుంబానికి జీవితకాలం అండగా ఉంటామని పిల్లలకు ఉన్నత చదువులకు సహా యము చేస్తామని ఏక్ష డేన్టెల్ ఇన్సూరెన్స్ క్లైమ్ చేపిస్తమని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 'రా కదలిరా' బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి, జనసేన నాయకులు



**బొబ్బిలి, జనవరి 9, మేజర్‌న్యూస్:** రేపు అనగా 10వ తేదీన, బొబ్బిలిలో నిర్వహించబోయే శ్రీ నారా చంద్రబాబు నాయుడు "రా కదలిరా" బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం టిడిపి మాజీ మంత్రివర్యులు శ్రీ కళావెంకట్రావు , టిడిపి ఇన్చార్జ్ శ్రీ బేబీ నాయన పరిశీలించారు. అనంతరం సభ ఏర్పాట్లను అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు మాజీ శాసనసభ్యులు శ్రీ కోన రవికుమార్ పాటుగా పరిశీలిస్తున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ బాబు పాలూరు, గజపతినగరం నియోజకవర్గం కోఆర్డినేటర్ మర్రాపు సురేష్ మరియు బొబ్బిలి నియోజకవర్గం నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సంకల్పయాత్ర మూలంగా రాష్ట్రం సుభిక్షం

### - పేదలు ఆర్థికంగా స్థిరపడ్డారు
### - అవినీతి లేని పాలన సాగుతుంది..ఎమ్మెల్యే జోగారావు



**పార్వతీపురం/రూరల్, జనవరి 9, మేజర్‌న్యూస్:** నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర మూలంగా నేడు రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండి అవినీతి లేని పాలన అందుకుంటున్నారని ,ప్రతి పేదవాడు ఆర్థికంగా నేడు స్థిరపడ్డారని ఇదంతా కేవలం నాడు చేపట్టిన సంకల్ప యాత్ర ప్రతిఫలమేనని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. జనవరి 9న సంకల్పయాత్ర రాష్ట్రంలో పూర్తయి ఐదేళ్లు గడిచిన సందర్భంగా మంగళవారం ఘనంగా విజయోత్సవం జరుపుకున్నారు పట్టణంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ రాలే నిర్వహించి వైయస్సార్ కూడలిలో ఘన నివాళి అర్పించి విజయోత్సవం జరుపుకున్నారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంకల్ప యాత్ర కేవలం తమ పార్టీకి కాదని రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో రాయాల్సిన ఘట్టమని పేర్కొన్నారు. నాడు ఈ యాత్రలో క్షేత్రస్థాయిలో చూసిన పరిస్థితిని రూపుమాపేందుకే జగన్ నడుం బిగించారని అందుకే రాష్ట్రంలో అవినీతి లేకుండా పాలన సాగించి పేదవాడికి అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని వారి అభ్యున్నతి కోసమే నవరత్నాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంపై దృష్టి సారించాలి: డి ఎం ఓ



**పార్వతీపురం రూరల్, జనవరి 9, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన రెండో దప జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లి విజయవంతం చేయాలని డి ఎం ఓజగన్ మోహన్ రావు అన్నారు.. ఈ మేరకు ఆయన జానుమల్లువలస లో జెఏఎస్-2 కార్యక్రమాన్ని, బలిజిపేట,గరుగుబిల్లి పిహెచ్సి ల్లో పిఎంఎస్ఎంఎ కార్యక్రమాలను మంగళవారం తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష లో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద రోగులకు అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ల్యాబ్ వద్ద రక్త,మూత్ర పరీక్షల నివేదికలను పరిశీలించి అసాధారణంగా గుర్తించిన వారకి అందజేస్తున్న చికిత్స వివరాలపై అక్కడ వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. కళ్ళ తనిఖీ ల్లో ఎంతమందికి కళ్ళ జోల్లు,శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించారో పరిశీలించారు.ఫార్మసీ వద్ద రోగులకు అందజేసిన మందులు,చికిత్స పరిశీలించి అక్కడ ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు,వాటి లక్షణాలను వివరించే, చిత్రాలతో కూడిన ఫ్లిప్ చార్ట్ ను అక్కడ ప్రజలకు సిహెచ్ఓ వివరించి, అవగాహన కల్పించే విదానాన్ని పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రభుతేజ,ఈఓపిఆర్డ్ కుమార్ వర్మ, సర్పంచ్ వై. వెంకటనాయుడు, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ స్వరూప్, డాక్టర్ పవన్, పంచాయతీ సెక్రటరీ టి. అశోక్, ఈఓ సూర్యనారాయణ, వైద్య సిబ్బంది, సచివా లయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. పిహెచ్సి ల్లో గర్భి ణీలకు పిఎంఎస్ఎంఎ ప్రోగ్రాం ద్వారా నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలను పరిశీ లించారు. ఆరోగ్య తనిఖీలు,పరీక్షల వివరాలు, నివేదికలను ఎంసిపి కార్డులో తని ఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. గర్భిణీ లతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితి పరిశీలించారు. గర్భిణీ ల్లో సికిల్ సెల్ ఎనీమియా గుర్తిస్తే కచ్చితమైన పర్యవేక్షణ చేయాలన్నారు. ఆసుపత్రి ప్రసవాలు, సాధారణ ప్రసవాల పై ఎక్కువ గా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి, బలిజిపేట వైద్యాధి కారులు డాక్టర్ సాగర్ వర్మ, డాక్టర్ మాధురి,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సరుకులు పంపిణీ పారదర్శకంగా జరగాలి
### - జాయింట్ కలెక్టర్

**పార్వతీపురం/బలిజిపేట, జనవరి 9, మేజర్‌న్యూస్:** అర్హులైన లబ్ధిదారులకు నిత్యవర సరుకుల పంపిణీ పారదర్శకంగా జరగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అర్.గోవిందరావు అన్నారు. బలిజిపేట మండలం అంపావల్లి, పెదపెంకి గ్రామా ల్లో రేషన్ సరుకులు పంపిణీని మంగళవారం తనిఖీ చేశారు. నిత్యావసర సరుకు ల నిల్వ, అవసరం మేరకు ఇండెంట్ జాబితాను పరిశీలించారు. ఇ - పాస్ విధా నం ద్వారా లబ్దిదారుల నమోదును తనిఖీలు నిర్వహించారు. లబ్ధిదారులకు సరిప డా బియ్యం, కందిపప్పు పంపిణీ జరుగుతుండగా పంచదార నిల్వ తక్కువ ఉండ డాన్ని గుర్తించి ఎమ్ డి యు ఆపరేటర్ ను ప్రశ్నించారు. తక్షణమే స్పందించి డి మాండ్ మేరకు పంచదార సరఫరా చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.శివ ప్రసాద్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హు లైన లబ్ధిదారులకు సకాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు అందజేయాల్సిన సరుకుల నిల్వ, తూనికలో పారదర్శకత తప్పనిసరిగా పాటించాలన్నారు. పౌరసరఫరాల ఉప తాసిల్దార్లు రేషన్ పంపిణీని పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. సరుకుల పంపిణీలో ఎక్కడైనా లోపాలువుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అప్పల రాజు, అర్. ఐ రామ చంద్ర, వి.అర్. ఓ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అవును..వాళ్ళిద్దరూ ఒకటయ్యారు
### మాజీ ఎమ్మెల్యే దోస్తీ కట్టిన విజయ్ చంద్ర పట్టణంలో బైక్ ర్యాలీ



**పార్వతీపురం/రూరల్, జనవరి 9, మేజర్‌న్యూస్:** గత కొద్దిరోజులుగా నియోజకవర్గ టిడిపిలో నివురుగా పిల్ల నిప్పులా ఉన్న ఇద్దరు నేతలు మధ్య సయోధ్య కుదిరి వాళ్ళిద్దరూ మంగళవారం ఒకటయ్యారు. మొదటినుంచి పరిస్థితి చూస్తున్న అధికార పార్టీ నాయకులు ఈ విషయాన్ని తెలుసుకొని ఆశ్చర్యానికి గురయ్యారని చెప్పాలి. ఎందుకంటే మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ తన వర్గంతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రస్తుత నియోజకవర్గం ఇన్చార్జ్ బోనాల విజయ్ చంద్ర పై ఆరోపణలు చేస్తూ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో నాయకులు కూడా ఒకరిపై ఒకరు విమర్శ ప్రతి విమర్శలు చేసుకోవడం చూసి తెలుగు తమ్ముళ్లే తలలు పట్టుకున్నారు. ఏమైనా పార్టీ అధినేత తెలుగుదేశం పిలుస్తోంది మన కార్యక్రమంలో ఇద్దరు నాయకులు కూడా చేతులు కలపడం పట్టణంలో నూతన ఉత్సాహంలో బైక్ ర్యాలీ నిర్వహించడం ఒక విధంగా ఆ పార్టీ గెలుపునకు ఎంతో దోహదపడుతుందని చెప్పాలి.

## నూతన ఫించన్లు ను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళి



**బొబ్బిలి, జనవరి 9, మేజర్‌న్యూస్:** బొబ్బిలి అర్బన్ పరిధిలో గొల్లపల్లి 11 వ వార్డు లో కొత్తగా మంజూరు అయిన పెన్షన్ మంగళవారం గౌరవ బొబ్బిలి మునిసిపల్ చైర్మన్ శ్రీ సావు వెంకట మురళీ కృష్ణ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ మేరకు లావేటి బ్రహ్మజీ రావు కు ఫించను అందజేసారు.ఇతనికి ఎవరూ లేరు. ఇతనికి సొంత ఇల్లు లేదు. ఇల్లు లేని ఇతను నిరంతరం రామ మందిరం వద్దే పడుకునే వాడు.మాటలు ఆడలేడు. ఆధార్ కార్డు కూడా లేదు. ఇతన్ని నిరంతరం చూసిన వాలంటీర్ తామాడ ఆనంద్ మనస్సు చలించు పోయింది. వెంటనే అతన్ని మునిసిపల్ ఛైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను తెలియ జేశాడు. ఛైర్మన్ వెంటనే స్పందించి ఆయనకు తన సొంత డబ్బులుతోనే వాలంటీర్ ద్వారా ఆధార్ కార్డు చేయించి, రైస్ కార్డు కూడా చేయించి,పెన్షన్ కూడా పెట్టించి గొల్లపల్లి శ్రీ దాడితల్లి అమ్మవారి గుడి సన్నిధి లో చింతల వీధి రామ మందిరం వద్ద అతనికి పెన్షన్ 3000 రూపాయలను అందించారు. ఛైర్మన్ మాట్లాడుతూ వాలంటీర్ ఆనంద్ ఇలాంటి మంచి పని చేసినందుకు గర్వ పడుతున్నాను అని, వాలంటీర్ వ్యవస్థ ఉంది కాబట్టి ఇటువంటి మంచి జరిగింది అని, తమది మానవత్వం ఉన్న ప్రభుత్వం అని అది మా వాలంటీర్స్ నిరూపించారు అని. నిజాయితీగా సేవ చేస్తున్న గొల్లపల్లి వాలంటీర్స్ ను అబినందించారు.

## అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలి



**బాడంగి, జనవరి 9, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కార్మికులు గత 29 రోజులు నుండి న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలను కోరుతూ సమ్మెను నిర్వహి స్తున్నారని ప్రభుత్వం తక్షణం స్పందించి అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని విజయనగరం జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకరరావు అన్నారు మంగళవారం ఆయనసిఐటియు నాయకులు ఏ సురేష్ బాడంగి అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ రమణమ్మ ఆధ్వ ర్యంలో బాడంగి ప్రాజెక్టు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న 29వ రోజుసమ్మె శిబిరంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సేవలను అత్యవసర సేవగా గుర్తిస్తూ,అంగన్వాడీల సమ్మెను నిషేధి స్తూ, రాష్ట్ర ప్రభుత్వం 'ఎస్మా' ప్రయోగించింది అని దానిని ప్రభుత్వం ఎత్తివేయా లని అంగన్వాడీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేసే అంత వరకు సమ్మెను కొనసాగిస్తామని ఆయన తెలిపారు అంగన్వాడీలకు జీవో నెంబర్ 2 వర్తించినట్లయివారంతా ప్రభుత్వ ఉద్యోగులే అవుతారని ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైనటువంటి వేతనం అలవెన్సు తదితర సౌకర్యాలు అన్నింటి ని కూడా ప్రభుత్వం తక్షణం వారికి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు రైతుసంఘం కార్యదర్శి గోపాల్. అంగన్వాడీ మండలం అధ్యక్షురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

## గత ఎన్నికల తప్పిదాలను అధిగమించాలి
### రాజకీయ పార్టీల సమావేశంలో నాయకుల విజ్ఞప్తి



**చీపురుపల్లి, జనవరి 9, మేజర్‌న్యూస్:** గత ఎన్నికల నిర్వహణలో జరిగిన తప్పిదాలను అధిగమించాలని పలు రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల అధికా రులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఆర్డీవో అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశానికి సహాయ కలెక్టర్ బి సహదిత్ వెంకట్ త్రివింగ్ హాజరై పార్టీ నాయకులు ఇచ్చిన విజ్ఞాపనలు స్వీకరించారు. నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ కేంద్రాలు ఒకే ప్రహరీలో దగ్గర దగ్గరగా ఉండడం వలన కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్లు ఇష్టా రీతిగా వ్యాహరిస్తున్నట్టు సహాయ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇటువంటి వాటిని వ్రాత పూర్వకంగా తనకు ఇస్తే భవిష్యత్ లో అటువంటివి జరగకుండా చూసేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి 24న ఓటర్ల తుది జాబితా విడుదల య్యే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో వుంచుకొని అన్ని రాజకీయ పార్టీలు చేర్పులు, మార్పులు వుంటే పరిశీలించుకోవాలి త్రివింగ్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన పలు అంశాలపై పార్టీ నాయకులకు సూచనలు చేశారు. సమావేశంలో ఆర్డీవో బి శాంతి, తహశీల్దార్ మామిడిపల్లి సురేష్, డి టి సంతోష్, ఆర్ ఐలు, వి ఆర్ వో లు, టీడీపీ నాయకులు గవిడి నాగరాజు, జనసేన మండల అధ్యక్షుడు వి శ్రీనివాసరావు, వైసీపీ నుంచి రామదాసు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముం దు మండలంలోని పత్తికాయవలస గ్రామంలో ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, ఓటు వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

## ఘనంగా ప్రజా సంకల్ప యాత్ర
### వైయస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, జనవరి 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రజా సంకల్పయాత్ర నాడు పూర్తి చేసి నేటికీ సరిగా ఐదేళు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణుల మధ్య వైయస్సార్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ నాడు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పూర్తి చేసి ఉండకపోతే నేడు కోట్లాది మంది రాష్ట్ర ప్రజానీకానికి అద్భుతమైన నవరత్నాలు అంది ఉండేవి కాదని తెలిపారు .ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాటి పాదయాత్రలో ప్రజల కష్టాలను, కన్నీళ్లను కల్లారా చూసి చలించి నవరత్నాలలో చెప్పినవే కాకుండా చెప్పనవి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల ఆర్థిక అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి శక్తివంతం లేని కృషి చేయడం జరుగుతుందని ఆయనతెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చెలికాని మురళి, కౌన్సిలర్ లు బొత్స రమణమ్మ, పాలవల ఉమా, జెసిఎస్ కన్వీనర్ విస్సు, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పై రైతులతో మాట్లాడుతున్న తహశీల్దార్ రాజేశ్వరరావు



**బొబ్బిలి, జనవరి 9, మేజర్‌న్యూస్:** రీ సర్వే జరుగుతున్నటువంటి ఎ. వెలగవ లస రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులతో వారి విజ్ఞప్తిలను, సమస్యలను మంగ ళవారం పరిశీలించడం జరిగింది. ఎప్పటినుండో భూమి సాగు చేస్తూ సాధభై నామా పత్రాలు గల రైతులకు హక్కులు కల్పించుట జరుగుతుందని తెలియ జేయడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వారు, రీసర్వే డిప్యూటీ తహసిల్దార్, మండల డిప్యూటీ సర్వేయర్ పాల్గొన్నారు.

# మిద్దె తోటల పెంపకానికి జీవీఎంసీ విస్తృత ప్రచారం

## కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ.











**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో పచ్చదనంను పెంపొందించేందుకు జివిఎంసి అన్ని జోన్ల పరిధిలో మిద్దె తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జివిఎంసి ఎకో వైజాగ్ నోడల్ అధికారి, ప్రాజెక్ట్ ఆఫీసరు డి.లక్ష్మి తెలిపారు. జివిఎంసి కమీషనరు వారి ఆదేశాల మేరకు ఎకో వైజాగ్, ఎకో-గ్రీన్ కార్యక్రమాలలో భాగంగా అక్కయ్యపాలెం పరిధిలో రామచంద్రనగర్ కాలనీలో 100 మందికి పైగా గృహస్తులను ఎంపిక చేసి మిద్దె తోటల పెంపకంపై మంగళవారం యుసిడి అధికారులతో అవగాహన కార్యక్రమం చేపట్టడమైనదని ఆమె తెలిపారు.ప్రతి భవనాలపై, అపార్ట్ మెంట్లపై గేటేడ్ కమ్యూనిటీల వద్ద మిద్దె తోటల పెంపకం వలన కావలసిన కూరగాయలు, పండ్లు, ఔషధ మొక్కలను మనము ఇళ్ళలో పెంచుకోవడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు దోహద పడడమే కాకుండా ఆర్ధిక లాభం చేకుర్చుకోవచ్చని ఆమె తెలిపారు. దీనితో పాటు మిద్దె తోటల వలన కొండ కాలుష్య నివారణ, గాలి శుభ్రపరచుట, వాతావరణ మార్పులను అరికట్టుటకు ఉపయోగపడు తుందని నివాసితులకు అవగాహన కల్పించడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజి సభ్యులు విజయలక్ష్మి, ప్రభాల్ వారి అనుభవాలను కొలనీ నివాసులకు తెలిపారు ఈ మిద్దె తోటల అవగాహన కార్యక్రమములు జివిఎంసి యుసిడి సెక్షన్ మరియు సస్టైనబిలిటి అండ్ రిలయన్స్ యూనిట్ (ఎస్.ఆర్.యు), టీమ్ సిటీ టెర్రస్ గార్డెన్స్ (సిటిజి) గ్రూప్ తో కలసి నిర్వహించడం జరుగుతున్నాయన్నారు.

## పండుగ సెలవులను అన్ని యాజమాన్యాలు అమలు చేయాలి

**అనకాపల్లి రూరల్, జనవరి 9, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సెలవుల్లో భాగంగా రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ప్రైవేటు, కార్పొరేటు స్కూళ్లు ఈ నెల 9 నుండి 18 వరకు, అలాగే ఇంటర్మీడియట్ కళాశాలలు 11 నుండి 17 వ తేదీ వరకు సెలవులు పాటించాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సీపిసిఆర్) సభ్యులు గొందు సీతారాం అన్నారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ అతి పెద్దపండగను కుటుంబ సభ్యులంతా ఒకే వేదికగా చేసుకోవడం, సుదూర ప్రాంతాల ప్రయాణాలతో బంధువుల, రక్త సంబంధీకుల మమతానురాగాల మధ్య ఎంతో సందడిగా ప్రణాళికతో చేసుకుంటారని అన్నారు. ఇటువంటి సంప్రదాయ పండగ సెలవులను కాదని పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు యాజమాన్యాలు ప్రత్యేక తరగతుల నిర్వహణ పేరిట మానసికంగా వేధిస్తే ఆంధ్ర రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చూస్తూ ఊరుకోబోదని అన్నారు. కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులకు, ఇంటర్మీడియట్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఈ సెలవులు అమలు చేయడంలో ఎవరికీ ఎటువంటి మినహాయింపులు ఉండబోవని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు, కమిషన్ సూచనలు పాటించని స్కూళ్లు, కాలేజీల గుర్తింపు రద్దుతో పాటు క్రిమినల్ చర్యలకు సిఫారసులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వీటిపై ఫిర్యాదులుంటే %ఖజూంఎజూఎతీ2018ఏస్తమెఖఅశ్రీ.ఎశీవీ% మెయిల్ కు పంపిస్తే సత్వర చర్యలు చేపడతామని సీతారాం అన్నారు.

## పారిశుధ్య నిర్వహణపై అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో నగర మేయర్ సమీక్ష

**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు, తాగునీటి విభాగపు సిబ్బంది, సమ్మెలో పాల్గొన్నందున నగరంలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు, పారిశుధ్య సేవలు అందించడంలో ఆటంకం ఏర్పడుతున్న దృష్ట్యా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో కలసి జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, జివిఎంసి బడ్జెట్ సమావేశం అనంతరం అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో పారిశుధ్య నిర్వహణపై చర్చలు జరిపి, వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే నగర పరిధిలో పారిశుద్ధ కార్మికులు, తాగునీటి విభాగం సిబ్బంది సమ్మె కారణంగా నగరంలో పారిశుధ్య పనులకు, తాగునీటి సదుపాయానికి అంతరాయం కలుగుతున్నందున జివిఎంసి యంత్రాంగం ప్రత్యేక చర్యల ద్వారా తాత్కాలికంగా పారిశుధ్య సిబ్బందిని వ్యర్ధాలు తరలించుటకు ప్రైవేట్ వాహనాలను అలాగే జివిఎంసి కి చెందిన సొంత వాహనాలు, జివిఎంసి పర్మినెంట్ పారిశుధ్య సిబ్బందిని ఉపయోగించి పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టడం జరుగుతున్నదన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున ప్రభుత్వం సానుకూల వాతావరణంలో కార్మికులతో చర్చలు జరుపుతున్నందున అవి ఫల ప్రధమవుతాయని అంతవరకు నగర ప్రజలకు అంతరాయం కలుగకుండా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు పారిశుధ్య కార్మికులు నగర పరిశుభ్రతకు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు సంకల్పంతో ముందుకు సాగాలి

### అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించి తొలి రక్తదానం చేసిన జాయింట్ కలెక్టర్



**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ భావజాలాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రత్యేకమైన సంకల్పంతో ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి పాటు పడిన ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని హితవు పలికారు. ఈ నెల 19వ తేదీన అమరావతిలోని స్మృతివనం ప్రారంభోత్సవం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ వంటి మహా క్రతువులను పురస్కరించుకొని జనభాగీధారి పేరిట చేపట్టిన చైతన్య ర్యాలీని మంగళవారం ఉదయం జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా స్థాయి అధికారులు, అంబేద్కర్ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చిన ఉద్యోగులు, యువతతో కలిసి రామాటాకీస్ వద్దనున్న అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీగా నడిచి వెళ్లి అందిరిలో చైతన్య స్ఫూర్తిని నింపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి తొలి రక్తదానం చేశారు. నగరంలో అంబేద్కర్ భవన్, ఉడా చిల్డ్రన్ ఎరీనాలో కింగ్ జార్జి, విక్టోరియల్ ఆసుపత్రులు, రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.జనభాగీధారి పేరిట నిర్వహించిన సామాజిక సంకల్ప మహోత్సవాల్లో పెద్దయెత్తున యువత, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు భాగస్వామ్యం కాగా వారినుద్దేశించి జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ మాట్లాడారు. అంబేద్కర్ భారతదేశానికి ఎనలేని సేవలందించారని, రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించటంతో పాటు అనేక సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ప్రధాన భూమిక వహించారని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత పయనం సాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని వ్యాప్తి చేయటంలో భాగంగా నిర్వహిస్తున్న జనభాగీధారి చైతన్య కార్యక్రమాల్లో భాగస్వామ్యమైన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు సమష్టి కృషి చేయాలని, ప్రత్యేక సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు.

**రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలి**

అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ తొలి రక్తదానం చేసి అందరిలో స్ఫూర్తి నింపారు. ఆయనతో పాటు డీఆర్డీఏ పీడీ, డీపీవో, ఇతర అధికారులు రక్తదానం చేశారు. ప్రజలందరూ రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ హితవు పలికారు. అంబేద్కర్ పౌర సమాజానికి అందించిన సేవలను గుర్తెరిగి ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని, ఇతరులకు తోడ్పడాలని సూచించారు. జనభాగీధారి పేరిట నిర్వహించే చైతన్య కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని, ఈ నెల 18వ తేదీన నిర్వహించే ముగింపు ఉత్సవంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేసిన పలువురికి జాయింట్ కలెక్టర్, డీఆర్వో చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేశారు.కార్యక్రమాల్లో డీఆర్వో కె. మోహన్ కుమార్, డీఆర్డీఏ పీడీ శోభారాణి, డీపీఓ శ్రీనివాసరావు, డీఈవో చంద్రకళ, యూసీడీ పీడీ పాపునాయుడు, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, జీవీఎంసీ జేడీ శ్రీనివాసరావు, డీఎల్డీవో పూర్ణిమాదేవి, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, అంబేద్కర్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిల్ కిడ్డిస్ ప్లే స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



**ఆరిలోవ, జనవరి 9, మేజర్‌న్యూస్** )జీవీఎంసీ 10వ వార్డు , డైరీ ఫారం ఆదర్శనగర్ లోని లిటిల్ కిడ్డిస్ ప్లే స్కూల్ లో మంగళవారం సంక్రాతి సంబరాలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు అలరించారు. భోగి మంట లు, భోగి పళ్ళు, రంగవల్లులు, పాలు పొంగించడం, ఎడ్లబండి, పల్లె వాతా వర ణం ఏర్పాటుతో పాటు, గొబ్బియాల్లో పాటలతో మన సంస్కృతి ప్రతిబింబించేలా పండగ చేశారు, చిన్నారుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేట సమస్యలు పరిష్కరిస్తాం

### - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి

### తిమ్మరాజుపేటలో ఘన స్వాగతం పలికిన టీడీపీ, జనసేన క్యాడర్

**అనకాపల్లి రూరల్, జనవరి 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక సమస్యలను తిమ్మరాజుపేట సర్పంచ్ సరగడం శివ బాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కర్రి ఆదిబాబు, జనసేన నాయకులు శరగడం నాగార్జున దిలీప్ చక్రవర్తి కి వివరించి, వీటి పరిష్కారానికి రానున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మీరు మా తరపున అనకాపల్లి ఎంపీగా విజయం సాధించి సమస్యలు పరిష్కారానికే కృషి చేయాలని కోరారు. తిమ్మరాజుపేట సమస్యలు పరిష్కరిస్తామని, భవిష్యత్తులో మీకు అందుబాటులో ఉంటామని దిలీప్ భరోసా ఇచ్చారు. తిమ్మరాజుపేట గ్రామ ప్రజలందరూ బైరా దిలీప్ కి అండగా ఉంటామని మంచి మెజారిటీ సాధిస్తామని హామీ ఇచ్చారు.



## భీమిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

### మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించిన మాజీ మంత్రి అవంతి

**భీమునిపట్నం, జనవరి 09, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు మండల అధికారులు తో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో బాగంగా ఈ నాలుగున్నర ఏళ్లలో ముఖ్యమంత్రి తోడ్పాటు తో చేసిన అభివృద్ధి పనులు పై మిగిలిన పనులు పై అధికారులు ను అడిగి తెలుసుకోవడం జరిగింది.అనంతరం ప్రతీ పంచాయితీ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అవంతి సర్పంచ్, యంపిటిసి లను అడగగా వారు మీ దయ వలన చాలా సమస్యలు పరిష్కారం అయినాయి చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి అని చెప్పుకోగానే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కు అవంతి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బాగంగా అవంతి మాట్లాడుతూ ఎలక్షన్ నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రప్రథమంగా మండలం లో ప్రజలకు త్రాగునీటి సౌకర్యార్థం జగనన్న ఇళ్ళు నిర్మాణాలు సి.సి. రోడ్డు నిర్మాణం కాలువలు నిర్మాణాలు ప్రత్యేక దృష్టి అదికారులు సారించాలని, ప్రజలకు సేవలు అందించడం లో ఎలాంటి అలసత్వం చూపినా సహించేది లేదని, ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలకు రెండు కళ్ళు లాంటి వారని వారు బాగుంటేనే మనం బాగుంటామని కనుక ప్రతీ ఒక్కరు బాధ్యత తో మెలగాలని మాట్లాడారు. ఈ సర్వ సభ్య సమావేశం లో ఎంపీపీ ద%శీ%తులూరి వాసు రాజు, జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, ఎ. ఎమ్. సి. చైర్మన్ ఎల్లమంచిలి సూర్యనారాయణ, మండల పరిషత్ అదికారులు ఎంపీడీఓ డా. జానకి, సర్పంచులు, యంపిటిసి లు పాల్గొన్నారు.




## ఆకట్టుకున్న అంబేద్కర్ ఛాయాచిత్ర ప్రదర్శన



**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ భవన్ లో డా. బి. ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ నెల 19వ తేదీన అమరావతిలో స్మృతివనం ప్రారంభోత్సవం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ వంటి మహా క్రతువుల నేపథ్యంలో జనవరి 9, 10, 18వ తేదీల్లో జనభాగీధారి పేరిట జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి విధితమే. అందులో భాగంగా స్థానిక రామాటాకీస్ వద్ద గల అంబేద్కర్ భవన్ లో సామాజిక సమతా సంకల్పం మహోత్సవ కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తూ, అంబేద్కర్ జీవిత చరిత్రపై ఛాయాచిత్ర ప్రదర్శనను మంగళవారం ఏర్పాటు చేసింది. డా.బి.ఆర్.అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన ఫొటోలు, ఇతర ఘటలనకు సంబంధించిన ఛాయాచిత్రాలు సందర్శకులను ఆలోచింపజేశాయి.

**రక్తదానం చేసి.. స్ఫూర్తిగా నిలిచిన అంధుడు**

రక్తదానం మహాదానమని, ఈ మహాక్రతువులో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ కళ్లులేని విభిన్నప్రతిభావంతులు తమ ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. సామాజిక సమతా సంకల్ప మహోత్సవంలో భాగంగా మంగళవారం ఉదయం ఉడా చిల్డ్రన్స్ ఎరీనా, అంబేద్కర్ భవన్ లో రక్తదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పిలుపునివ్వగా డివిజనల్ పంచాయతీ కార్యాలయంలో నైట్ వాచర్ గా పనిచేస్తున్న కళ్లులేని విభిన్నప్రతిభావంతుడైన ఎల్. నరేష్ రక్తదానం చేసి అందరిలో స్ఫూర్తి నింపారు. పలువురి ప్రశంసలు పొందారు. ఇదిలా ఉండగా మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.62 మంది ప్రభుత్వ ఉద్యోగులు రక్తదానం చేసేందుకు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చారు. రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి 26 మంది ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు రాగా, అంబేద్కర్ భవన్ లో కెజిహెచ్, విక్టోరియా ప్రభుత్వ ఆసుపత్రులు సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి 36 మంది ప్రభుత్వ ఉద్యోగులు రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు.

## గ్రామీణ ప్రాంత క్యాడర్‌తో ఆత్మీయంగా భరత్

### బవులవాడ, ఊడేరు, దిబ్బ పాలెం, మార్టూరు, అల్లాఖానుడిపాలెం గ్రామాల్లో పర్యటన





**అనకాపల్లి రూరల్, జనవరి 9, మేజర్‌న్యూస్ :** అనకాపల్లి మండలంలోని బవులవాడ, ఊడేరు, మార్టూరు, అల్లాఖానుడిపాలెం గ్రామాల్లో అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మంగళవారం పర్యటించారు. గ్రామాలపై పట్టు సాధించేందుకు గ్రామాల్లోని పార్టీ క్యాడర్ తో ఆత్మీయంగా మాట్లాడుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు, నాయకులను సర్పంచులు, ఎంపీటీసీలను, వైసీపీ కుటుంబ సభ్యులను కలుస్తూ పరిచయం చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో దేవాలయాలు దర్శనం, ప్రజల సమస్యలపై పట్టు సాధించేందుకు వివరాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లోని వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో అందరినీ పరిచయం చేసుకుంటూ, రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ పెదిశెట్టి గోవింద్, బవులవాడ సర్పంచ్ మజ్జి లక్ష్మీ, గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జి వెంకట అప్పారావు, ఊడేరు గ్రామ సర్పంచ్ సిరిగిరిశెట్టి కృష్ణమోహన్, గ్రామ పార్టీ అధ్యక్షులు సకలా సంతోష్, దిబ్బపాలెం గ్రామ ఎంపిటిసి పెద్దాడ అచ్చియ్యమ్మ, పెద్దాడ రామశంకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాండ్రేగుల భాస్కరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేద్దాం

### బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి



**అనకాపల్లి రూరల్, జనవరి 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో యలమంచిలి నియోజకవర్గంలోని పలు ముఖ్య నాయకులతో, యువకులతో బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి వీరన్న కాంప్లెక్స్ లో సమావేశమయ్యారు. ఈ యొక్క సమావేశంలో యలమంచిలి సీనియర్ నాయకులు ఆడారి రమణబాబు ఆహ్వానం మేరకు పట్టణ ప్రముఖులు, పలువురు యువకులు, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశమై బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి మాట్లాడారు. యలమంచిలి టౌన్ పెద్దలు మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, అందరం కలిసి సమిష్టిగా కృషి చేస్తామని, నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చూడడమే మా ధ్యేయమని చెప్పారు. పెద్దలు పిల్లా ఆదిబాబు మాట్లాడుతూ యలమంచిలి టౌన్ 20 సంవత్సరాల క్రితం ఎలా అయితే ఉందో , ఇప్పటికీ కూడా అదేవిధంగా ఉంది అని, యలమంచిలి టౌన్ అభివృద్ధికి నోచుకోలేదు అని, అటు అచ్యుతాపురం ఇండస్ట్రియల్ పరంగా బాగా అభివృద్ధి జరిగిందని, ఇటు అడ్డురోడ్ కూడా వ్యాపార పరంగా , విద్యాసంస్థల పరంగా బాగా అభివృద్ధి జరిగిందని అన్నారు. కానీ మధ్యలో ఉన్న యలమంచిలి టౌన్ అభివృద్ధికి నోచుకోలేదని ఎలమంచిలి పెద్దలందరూ తమ ఆవేదన వ్యక్తపరిచారు. దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ యలమంచిలి టౌన్ కి పూర్వం నుంచి కూడా మంచి చరిత్ర ఉందని, ఎలమంచిలిని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఎన్నికల తర్వాత ఎలమంచిలి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి తాను కృషి చేస్తానని సమగ్ర ప్రణాళికతో అందరు సూచనలు మేరకు ఎలమంచిలి ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిద్దామని, యువకుల నైపుణ్యం పెంచి ఉపాధి కోసం బైరా ఫౌండేషన్ ద్వారా అనకాపల్లి జిల్లాలో న నాలెడ్జ్ స్కిల్స్ సెంటర్స్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగానికి ఉపయోగపడే నైపుణ్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. యలమంచిలి లో ఉండే అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి సంపద సృష్టించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు. అనకాపల్లి చుట్టుపక్కల మంచి పెద్ద ఆసుపత్రి లేకపోవడం వలన, ప్రతి చిన్న అనారోగ్యానికి విశాఖపట్నం వెళ్ళవలసి వస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వచ్చే ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో ఎయిమ్స్ స్థాయి ఆసుపత్రి తీసుకొచ్చే దిశగా ప్రయత్నం చేస్తానని చెప్పారు. అదేవిధంగా ఏళ్ల తరబడి ఉన్న ప్రధాన సమస్య ఎలమంచిలి రైల్వే గేట్ దగ్గర ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఉందని, ఫ్లై ఓవర్ పూర్తి కాకపోవడం వలన చాలా సమస్యలు యలమంచిలి ప్రజలు ఎదుర్కొంటున్నారని, ఇవి దృష్టికి వచ్చాయని, ఫ్లై ఓవర్ పూర్తి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు. అదేవిధంగా ఎలమంచిలి రైల్వే స్టేషన్లో ముఖ్యమైన ట్రైన్లు ఆగే విధంగా రైల్వే శాఖకు వినతి పత్రం అందించానాని చెప్పారు. ఎన్నికల తర్వాత ముఖ్యమైన ట్రైన్స్ అన్ని ఆగే విధంగా విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ యొక్క సమావేశంలో బ్రహ్మానాయుడు, షేక్ బషీర్, వెంకటరాజు, చిన్నారావు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ బద్దపు నాగేశ్వరరావు, టౌన్ యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, ఆడారి సోమేశ్వరరావు, దుర్గారావు, పలువురు ఎలమంచిలి టౌన్ మేధావులు, కార్యకర్తలు, యువకులు భారీగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.